ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, జనవరి 8, 2026 | సంపుటి - 22 | సంచిక 107 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## నిబద్ధతకు ఉపమానం నినాదం

- కేంద్ర మంత్రి బండి సంజయ్
- పత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**జమ్మికుంట,జనవరి07(నినాదం):**

నినాదం దినపత్రిక నిబద్ధత గల పాత్రికేయానికి చక్కటి ఉపమానమని కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండిసంజయ్ అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి సంజయ్ నినాదం దినపత్రిక హుజురాబాద్ నియోజకవర్గ క్యాలెండరును ఆవిష్కరించారు. పార్టీలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా నినాదం పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, హుజరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి, నినాదం హుజూరాబాద్ ఆర్ సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ, సీనియర్ పాత్రికేయులు ఏబూసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లాటిన్ అమెరికా దేశాల్లో గందరగోళం

- వెనిజువెలాపై దాడి చమురు కోసమే అన్న ప్రచారం
- గ్రీన్‌లాండ్ కోసం పావులు కదుపుతున్న ట్రంప్



వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ఎంపికలపై అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం చర్చిస్తోందని వైట్‌హౌస్ మంగళవారం ప్రకటించింది. లక్ష్యాన్ని సాధించేందుకు 'మిలటరీ'ని ప్రయోగించడాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపింది.

6

## ఫిబ్రవరి 1న బడ్జెట్‌పై సందిగ్ధం

- ఆదివారం కావడంతో కొంత చర్చ
- త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం

పార్లమెంట్ బడ్జ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది.




# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు?

## ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్

- అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్
- కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం

**తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.**

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**హైదరాబాద్,జనవరి7(నినాదం):**

రాష్ట్రవ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది.

▸▸తరువాయి2లో..




## 19న మేడారం ఆధునీకరణ పనులకు సీఎం ప్రారంభోత్సవం

- వరంగల్ అభివృద్ధి పనులకు వారంలోగా టెండర్లు
- వరంగల్‌లో క్రీడాస్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు
- వరంగల్ ప్రాంతంలో మధ్యతరగతి వారికి హౌసింగ్ బోర్డు ద్వారా ఇండ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

**వరంగల్/హైదరాబాద్, జనవరి7 (నినాదం):**

చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ గద్దెల ఆధునీకరణ పనుల దాదాపు 95 శాతం పూర్తయ్యాయని , సుమారు 300 కోట్ల రూపాయిల వ్యయంలో చేపట్టిన నిర్మాణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 19న ప్రారంభిస్తారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం వరంగల్‌లో ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో చేపడుతున్న ప్రగతి పనులు, మేడారం జాతర ఏర్పాట్లపై ఆయన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

- అన్ని వేళ్లూ ఒకేవైపు చూపిస్తున్నా చర్యలేవీ
- అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ పారిపోయింది
- బిజెపి మాత్రమే సమర్థ విపక్షంగా పనిచేసింది
- మెదక్ ఎంపి రఘునందన్ రావు

2



**మెదక్,జనవరి7(నినాదం):**

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు.

## ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

- ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరిగిందేమీ లేదు
- బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్



2

**ఖమ్మం,జనవరి7(నినాదం):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడారు. నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్‌గారు సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి

## రాహుల్, రేవంత్‌లకు క్షమాపణ చెప్పకుంటే కేటీఆర్ ను అడ్డుకుంటాం

- టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి7 (నినాదం):**

2



కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమర్యాదగా మాట్లాడటాన్ని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. పార్టీకి ఎంత నష్టం జరిగినా సరే అని పట్టుబట్టి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని, లేకుంటే ఇవాళ నీ పరిస్థితి, నీ కుటుంబం పరిస్థితి ఏంటని కేటీఆర్ ను సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో కొత్త రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ తో మీకు అప్పజెప్పితే... పదేండ్లు కుటుంబంలో అందరూ రాబందుల్లా పీక్కుతిని, లక్షల కోట్లు దోచుకొని, నేడు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని బండి దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పాలనలో కాంట్రాక్టర్లకు బకాయి పడ్డ 60 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- నవీన్ రావు తండ్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు సిట్ నోటీసులు

**హైదరాబాద్,జనవరి7(నినాదం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు. అప్పుడు చెప్పిన విషయాలనే ఇప్పుడు కూడా చెప్పానని అన్నారు. విచారణకు సహకరించానని, మళ్లీ పిలిచినా కూడా వస్తానని స్పష్టం చేశారు.

## విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

- ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం
- తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య
- ఇరు కుటుంబాల్లో పెను విషాదం

2

## గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

- తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు
- దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి
- దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం
- జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు
- ప్రాజెక్ట్ పనులు పరిశీలించిన ఏపీ సీఎం చంద్రబాబు




## జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం

- విశాఖను వాణిజ్య నగరంగా అభివృద్ధి చేస్తున్నాం
- అభివృద్ధి కోసమే తక్కువ ధరలకు భూములిచ్చాం
- యువతకు ఉద్యోగాల కల్పన కూడా మా లక్ష్యం
- మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్ స్పష్టం

వివరాలు 5

# 19న మేడారం ఆధునీకరణ పనులకు సీఎం ప్రారంభోత్సవం

వరంగల్ పట్టణాభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నాలుగు వేల కోట్ల రూపాయిలను మంజూరు చేశారు. దశల వారీగా చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా కోర్ అర్బన్ ప్రాంతాల్లోని వరద తాకిడికి గురైన ప్రజలకు తొలుత సౌకర్యాలు కల్పించేందుకు నిర్ణయించాం. ఇక్కడ తొలుత డ్రైనేజీ పనులు చేపడతాం. సుమారు 570 కోట్ల రూపాయిల వ్యయంతో చేపట్టే మౌలిక సదుపాయల కోసం కూడా మరో వారం రోజుల్లో టెండర్లు పిలుస్తాం. తాగునీటి సదుపాయాల విస్తరణకు కూడా టెండర్లు ఆహ్వానిస్తాం. ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్‌కె ఇండ్ల మంజూరుతోపాటు ఈ ప్రాంతంలో మధ్య తరగతి, మరీ అత్యల్ప ఆదాయం గల మధ్యతరగతి వారి కోసం యుద్ధప్రాతిపదికన హౌసింగ్ బోర్డు తరపున కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్లు కట్టించేందుకు గాను చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ త్వరలో పూర్తిచేసేలా ఆదేశాలిచ్చాం. భద్రకాళి ఆలయం మాడవీధుల పనులు, చెరువుతో పూడిక తీసివేత, ఇతర పునరుద్ధరణ పనులకు వర్షాల కారణంగా అంతరాయం కలిగింది. ఈ పనుల పూర్తి కోసం ప్రత్యేక ఆదేశాలు ఇస్తున్నాం. హైదరాబాద్ తర్వాత వరంగల్ ను రెండవ రాజధానిగా మార్చేందుకు ప్రయత్నిస్తూ వరదల కారణంగా దెబ్బతింటున్న కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌ను తిరిగి పునరుద్ధరించేందుకు ఆదేశించాం. సుమారు 1100 కోట్ల రూపాయిలతో నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి వచ్చే ఏప్రల్ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించాం. వరంగల్ ను హెల్త్ సిటీగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన కలెక్టర్, ఇతర అధికారులను అభినందిస్తున్నాను. వరంగల్‌లో క్రీడా స్టేడియం, ప్రత్యేకంగా స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కోసం డిపీఆర్‌ను రూపొందించాలని ఆదేశించాం. సుమారు 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరని రీతిలో రాతి కట్టడాలతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టాం. తెలంగాణతోపాటు గిరిజన గిరిజనేతరులు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వారికోసం భారీ ఏర్పాట్లు చేశామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.




# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

**అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్**

**ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి**

**అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్, నినాదం:**

ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడిరచారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడిరచారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ధి పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్' అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుద్ధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించబడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు. జనవరి 16 / 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలోఅత్యాధునిక డ్రోన్లు, మల్టీ కలర్ ఎఇడి లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ సోమశిల శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడిరచారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడిరచారు.

# 50 కోట్ల జివిఎస్టీ పన్ను ఎగవేత

**ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్**

**ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్**

హైదరాబాద్ :
జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

# విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

**ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం**

**తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య**

**ఇరు కుటుంబాల్లో పెను విషాదం**

**హైదరాబాద్ :**

ప్రియురాలి మరణాన్ని తట్టుకోలేక ప్రియుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో పూజ అనే 17 ఏళ్ల యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తమ బిడ్డ ఆత్మహత్యకు కారణం అదే గ్రామానికి చెందిన సిద్దగోని మహేష్ అని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మహేష్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లె సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని.. నిప్పంటించుకుని తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో కూడా వీరిద్దరు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడి కోలుకున్నారు. గత కొంతకాలంగా మహేష్, పూజ ప్రేమించుకున్నట్లు సమాచారం. ఇలా ప్రేమ కారణంగా అనేక మంది యువతీ యువకులు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్నారు. కొందరు హత్య చేస్తుండగా.. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రేమలో మోసపోయామని కొందరు, పెద్దలు ఒప్పుకోలేదని మరికొందరు ఇలా తమ నూరేళ్ల జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్నారు. :వారిద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. జీవితాంతం కలిసి జీవించాలని కలలు కన్నారు. అందుకు పెద్దలు ఒప్పుకోలేదు. దీంతో ఒకరు లేకుండా మరొకరు ఉండలేక చావే శరణ్యమని భావించారు. ఉరేసుకొని ప్రియురాలు పెట్రోల్ పోసుకొని నేడు ప్రియుడు ఇద్దరు బలవన్మరణానికి పాల్పడ్డారు. క్షణికావేశంతో రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దీంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.రంగారెడ్డ జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో పోతురాజు అలివేలు కూతురు పోతురాజు పూజ (16)అనే విద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పూజా తండ్రి పదహారేళ్ల క్రితం మృతి చెందడంతో అప్పటి నుంచి తన తల్లి అలివేలు కుమారుడు కుమార్తె ఇరువురిని పెంచి పోషించింది. అదే గ్రామానికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు సిద్ధగోని మహేష్ (20) గత నాలుగు ఐదు నెలలుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. విషయం ఇరు కుటుంబాల్లో తెలవడంతో వీరిని గత కొన్ని రోజులుగా కలుసుకోకుండా చేశారు. దీంతో ఇటీవలే మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. కొన్ని రోజులు దవాఖానాలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. మహేష్ పురుగుల మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న పూజ సైతం మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించింది. ఆమె సైతం ప్రాణాలతో బయటపడిరది. పెళ్లి చేసుకోకుంటే చస్తానని మహేష్ ఫోన్ చేసి చెప్పడంతో...పూజ మానసిక ఒత్తిడికి గురైంది. తన ప్రియుడు ఆత్మహత్య చేసుకుంటాడేమోనని దిగులుతో తానే మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం ఎనిమిది గంటలకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిరది. పూజ మృతి చెందడంతో గ్రామంలో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. పోలీసుల రంగప్రవేశంతో పూజ మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురూకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. సాయంత్రం మృతదేహాన్ని తీసుకొొచ్చి పూడ్చిపెట్టారు. పూజ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్ బుధవారం హయత్ నగర్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అటు పూజ ఇటు మహేష్ ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో మేడిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇరు కుటుంబాలలో రోదనలు మిన్నంటాయి. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

# వరంగల్ చౌరస్తాలో వివాహిత హల్‌చల్

**భర్తపై కత్తితో దాడికి యత్నం**

**వరంగల్ :**

వరంగల్ చౌరస్తాలో ఓ వివాహిత కత్తి పట్టుకుని హల్‌చల్ చేసింది. భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కత్తితో దాడికి యత్నించింది. భార్య నుండి తప్పించుకునేందుకు భర్త జ్యువలరీ షాపులోదాక్కున్నాడు. వెంటనే డయల్100 కి ఫోన్ చేశాడు. అక్కడికి చేరుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి మహిళ చేతిలోని కత్తిని పోలీసులు లాక్కున్నారు. తనకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగింది వివాహిత జ్యోత్స్న. తన భర్త శ్రీకాంత్ అక్రమ సంబంధం పెట్టుకొని తనకు విడాకులు ఇస్తున్నాడని ఆరోపించింది. తనకు ఉండడానికి చోటు లేకుండా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఆస్తిని, పిల్లలను తనకు కాకుండా చేస్తున్నాడని మండిపడిరది. కాగా విడాకుల కోసం భర్త శ్రీకాంత్ కోర్టు మెట్లు ఎక్కినట్లు తెలిపింది. పోలీసులు వివాహితకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కేరళలో అయ్యప్పల కారుకు ప్రమాదం

**ప్రమాదంలో హైదరాబాద్ వాసి దుర్మరణం**

హైదరాబాద్ : శబరిమల యాత్ర ముగించుకుని తిరిగి వస్తున్న భక్తుల వాహనం కేరళలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఉద్యోగి అశోక్ మృతి చెందారు, మరో ముగ్గురు కుటుంబ సభ్యులు గాయపడ్డారు. ప్రమాదం బుధవారం ఉదయం 5:30 గంటలకు మువత్తుపుళ్ పెరుంబవూర్ రోడ్డులోని త్రిక్కలత్తూర్, కవుంపాడు వద్ద జరిగింది. భక్తులు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు, ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడ్డవారిలో కొడుకు, అల్లుడు తీవ్రంగా గాయపడ్డారు. అల్లుడు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. గాయపడిన వారిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.. సమాచారం అందుకున్న వెంటనే మువత్తుపుళ్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదే ప్రాంతంలో నెల క్రితం అయ్యప్ప భక్తుల బస్సు మరియు లారీ ఢీకొన్న ఘటన జరిగింది. ఆ సమయంలో ఎవరికి గాయాలు కాలేదు. ఈ ప్రమాదంపై తగిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

**వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు**

**కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా**

వాషజంగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది.

# ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. వారు 30 శాతం చొప్పున కమీషన్‌లు వసూలు చేసి జేబులు నింపుకోవడమే తప్ప జిల్లాకు పనికొచ్చే పనులు ఒక్కటి కూడా చేయడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా చూపెట్టారని, ఇదిస్తాం.. అదిస్తాం అని నోటికొచ్చిన హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఏదీ ఇవ్వలేదని విమర్శించారు. అశ్వారావుపేటలో ఒక్క సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేలా కేసీఆర్ డిజైన్ చేశారని కేటీఆర్ చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు, ఇల్లందు నియోజకవర్గంలో 20 వేల ఎకరాలకు, కొత్తగూడెంలో 10 వేల ఎకరాలకు, వైరాలో 20 వేల ఎకరాలకు నీళ్లిచ్చేలా కేసీఆర్‌గారు సీతారామ ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఆ ప్రాజెక్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఈ రెండేళ్లలో ప్రభుత్వం చేసింది ఏమైనా ఉందంటే.. అది ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలేని, కేటీఆర్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.



## ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్, నినాదం:**



పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్‌పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫొటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశర చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వెలెన్స్ స్క్వాడ్స్ను నియమించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించారు. అయితే, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎన్నికల వేళ కీలకంగా మారనున్నాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతోనే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

## రాహుల్, రేవంత్‌లకు క్షమాపణ చెప్పకుంటే కేటీఆర్ ను అడ్డుకుంటాం

తెలంగాణ ఉద్యమంలో ప్రజా నినాదమైన నిధులు, నీళ్లు, నియామకాలను మీరు ఎగ్గొడితే... ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని, వాటితో పాటుగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నదని బండి అన్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవడంలో, కృష్ణా జలాలను ఉపయోగించుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని సీఎం రేవంత్ రెడ్డి అనడంలో తప్పేమీ లేదన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడితే పారిపోయింది మీరు, మీ బీఆర్ఎస్ పార్టీ నాయకులేనని బండి సుధాకర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి అటెండెన్స్ కోసమే వచ్చారు తప్ప, తెలంగాణ ప్రయోజనాల కోసం కాదన్నారు. మీ అవకాశవాదం గురించి, దోపిడీ దందాల గురించి స్వయంగా మీ చెల్లెలు కవిత రాష్ట్రం అంతటా చెబుతుంటే, తేలు కుట్టిన దొంగల్లా కుటుంబం అంతా కలుగులో ఎందుకు దాక్కున్నారు? అని బండి సుధాకర్ కేటీఆర్ ను ప్రశ్నించారు. దమ్ముంటే కవిత ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ దొంగలను కలుగుల్లోంచి బయటకు లాగి, దోచుకున్న సొమ్మును ప్రజల ఎదుట కక్కిస్తామన్నారు. అలాగే రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని, లేకుంటే కేటీఆర్ ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకుంటాయని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు.

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరి వైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిం దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపి శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌లపై పోరాడేది.. ప్రజల పక్షాన ఉండేది బీజేపీ మాత్రమేనని ఎంపీ స్పష్టం చేశారు. తమ పార్టీలో కొత్త పాత అనేది ఏమిలేదని కుండబద్దలు కొట్టారాయన. కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపిస్తే.. దేశంలో 6202వ పార్టీ అవుతుందన్నారు. ఎవరు కొత్త పార్టీ పెట్టిన తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

### డిమాండ్ నోటీసు

| ఎన్‌పిఏ తేది: 28.02.2019 | డిమాండ్ నోటీసు తేది: 08.12.2025 |
|---|---|
| రావలసిన బకాయి మొత్తం రూ. 24,49,030/- | రుణము మొత్తం రూ. 8,00,000/- |

తేది: 08.12.2025
ప్రదేశం: బోయినపల్లి, సికింద్రాబాద్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

### డిమాండ్ నోటీసు

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేది: | డిమాండ్ నోటీసు |
|---|---|---|
| (1) సయ్యద్ సాదిక్, తండ్రి సయ్యద్ రసూల్, వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి: ఆనియన్, జింజర్ & గార్లిక్ ట్రేడింగ్ బిజినెస్, నివాసం: ఇంటి నెం: 1-10-28/228/136 బి, రోడ్డు నెం: 6, నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, సికింద్రాబాద్, పిన్: 500062, ఫోన్: 9393432303. (2) ఎండి. హలీమున్నిసా బేగం, భర్త సయ్యద్ సాదిక్, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం: 1-10-28/228/136 బి, రోడ్డు నెం: 6, నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, సికింద్రాబాద్, పిన్: 500062, ఫోన్: 7386968419. (3) శామ్యుయేల్ నాగులపల్లి పాల్, తండ్రి నాగేశ్వర రావు, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి: డిజిటల్ ఆర్కిటెక్ట్, నివాసం: ఇంటి నెం: 5-74/12, వెనుక భాగం, దత్తాత్రేయ నగర్, ఇసిఐఎల్, హైదరాబాద్ జిల్లా, పిన్: 500062, ఫోన్: 9032073390 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | 07.11.2024 | తేది: 08.12.2025 |
| | రావలసిన బకాయి మొత్తం రూ. 22,28,476.39 | రుణము మొత్తం రూ. 16,00,000/- |

BLNGRTF2310120017 - స్థిరాస్తి యొక్క వివరణ: తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా, కీసర మం॥ క్రింద), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా సర్కిల్ & మం॥, జి.హెచ్.ఎం.సి. క్రింద, కుషాయిగూడ, నాగార్జున నగర్ కాలనీ వద్ద సర్వే నెంలు. 228, 229 మరియు 252/2 లలో 123 చ॥గ॥లు దానికి సమానమైన 102.84 చ॥మీ॥ల విస్తీర్ణముతో బ్లాక్ నెం. 10 క్రింద కవర్ చేయబడిన ప్లాట్ నెం. 136/బి పై 850 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో ఇంటి నెం. 1-10-28/228/136బి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 143, దక్షిణం: 25' అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 137, పడమర: ప్లాట్ నెం. 136/ఎ.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ అస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ అస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ అస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 08.12.2025
ప్రదేశం: కుషాయిగూడ, సికింద్రాబాద్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## Bank of Baroda — ప్రకాష్ నగర్ బ్రాంచ్

ఇంటి నెం. 30/ఎ, 1-8-616/1, ప్రకాష్ నగర్, బేగంపేట ఎయిర్‌పోర్ట్ ఎదురుగా, హైదరాబాద్-16. ఫోన్: 040-27907571.
ఇ-మెయిల్: VJPRAK@BANKOFBARODA.COM,

### వాహన ఇ-వేలము సంక్షిప్త ప్రకటన

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువపెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి పొందడమైనది/జప్తు చేయడమైనది మరియు వాటిని **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాదిపదికన వేలము వేయబడును.

**రుణగ్రహీత పేరు & చిరునామా: గద్దల నవీన్ కుమార్,** ఫ్లాట్ నెం. 205, ప్లాట్ నెం. 86, సర్వే నెం. 281, జయ భారతి సాగర్ హైట్స్, రోడ్ నెం. 3, కేటీఆర్ కాలనీ, నిజాంపేట్, హెరిటేజ్ మార్ట్ దగ్గర, హైదరాబాద్ - 500072. **మొత్తం బకాయి మొత్తం 07/01/2026 నాటికి రూ. 19,37,545/- (రూపాయలు పంతొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల నలభై ఐదు మాత్రమే)** దానిపై ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీ + లీగల్ మరియు ఇతర వ్యయములు (వసూలైన మొత్తం ఉంటే అది తీసివేసి)

| క్ర. సం. | వాహనము యొక్క వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|
| 1. | VEHICLE: MG HECTOR PLUS HYBRID SHARP 6STR MT 1.5 T, REG. NO. TS08HC7070, CH. NO.: MZ7BD1D3H3H030256, E. NO.: 18K71620474, MODEL: 20/10/2020, COLOUR: COLOURED GLAZE RED, FUEL: PETROL, MFG MONTH/YEAR: 8/2020. | రూ. 8,10,000/- | రూ. 81,000/- |
| | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: SARFAESI AUCTION ఖాతా నెం. 75360015181219, IFSC Code: BARB0VJBASS (Fifth letter ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, కోఠి బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://baanknet.com. ఇ-వేలము తేదీ/రోజు/సమయం: 23.01.2026, శుక్రవారము మ. 03.00 గం.ల నుండి సా. 05.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేదీ: 23.01.2026, శుక్రవారము సా. 03.00 గం.లలోగా, కాబోరు కొనుగోలుదారులు/ బిడ్డర్లు వాహనమును తేది: 22.01.2026న లేదా ఆలోగా ఉ. 10.00 గం.ల నుండి సా. 05.00 గం.ల వరకు. (బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ప్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును.

ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు: 1. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా అందిన లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచ్చు లేదా నిరాకరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2. ఎటువంటి కారణము తెలుపకుండా ఇ-వేలమును స్వీకరించుట/నిరాకరించుట/వాయిదా/రద్దు చేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3. అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు తెలిసిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి తాకట్టు రుణ భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణ భారములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://baanknet.com కు రిఫర్ చేయవలెను).
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.baanknet.com వెబ్‌సైట్ లింక్‌ను చూడండి/ సందర్శించండి. ఔత్సాహిక బిడ్డర్లు మొబైల్ నంబర్ +91 8420268888, 9169522801 ను సంప్రదించవచ్చును.
గమనిక: బిడ్డరు పార్కింగ్ యార్డు నుండి వాహనము విడుదల తేది వరకు వాహనము పార్కింగ్, చార్జీలు మరియు ఆర్.టి.ఓ. చార్జీలను భరించాలి.

తేది: 07.01.2026, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## Bank of Baroda — బ్యాంక్ స్ట్రీట్ బ్రాంచ్

### వాహన ఇ-వేలము సంక్షిప్త ప్రకటన

| క్ర. సం. | వాహనము యొక్క వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|
| 1. | VEHICLE: MG HECTOR PLUS HYBRID SHARP 6STR MT 1.5 T, REG. NO. TS08HC7070, CH. NO.: MZ7BD1D3H3H030256, E. NO.: 18K71620474, MODEL: 20/10/2020, COLOUR: COLOURED GLAZE RED, FUEL: PETROL, MFG MONTH/YEAR: 8/2020. | రూ. 8,10,000/- | రూ. 81,000/- |

తేది: 07.01.2026, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## తెలంగాణ ప్రభుత్వము
## కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం
EMail: knrcmnr@rediffmail.com

### ఇ- ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

No. E1/DB/MCK/8201/247/MCK/2025-26 — తేది: 07.01.2026

ఎస్.యూ.డి.ఎ. పరిధిలో 2 నం.ల అభివృద్ధి పనులు, ఎస్.యూ.డి.ఎ. క్రింద అంచనా వ్యయం రూ.20.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభం తేది : 08.01.2026 సా॥ 04.00 గం.లకు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 20.01.2026 సా॥ 04.00 గం.ల వరకు. తదుపరి వివరాలను వెబ్‌సైట్ www.tender.telangana.gov.in/ లో చూడవచ్చును.

సం/- కమీషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్,
DIPR RO NO. 13275-PP/CL/ADVT/1/2025-26, Dt: 07.01.2026

IN THE COURT THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: IBRAHIMPATNAM
I.A.NO. 483 OF 2023 IN O.S.NO. 219 OF 2021

BETWEEN:
RACHAERLA VENKATESHWARLU AND ANOTHER ... PETITIONERS/ PLAINTIFFS
AND
KANAKALA SRINIVAS And others ... RESPONDENTS/ DEFENDANT/ PRO.DEFENDANT NOS.2 & 3

R/Pro.D-3 E.Jayender REDDY, S/o Yadi Reddy, R/o H.No.5-26, NSR Nagar Colony, Ragannaguda, Hayathnagar Mandal, Ranga Reddy District.

**PUBLIC NOTICE**

The Petitioners/Plaintiffs had filed the above I.A under Order 1 Rule 10, R/w 28 C.R.P., R/w Section 151 of CPC seeking to implead the Respondents/Proposed Nos.2 & 3 which includes you in the above suit. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above IA and the matter is posted to 21.01.2026 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)
A.H.CHAKRAVARTHY
A.RAJA RANGA RAO,
Advocates,
H.No.46/B, Santoshnagar Colony, Hyderabad - 500 059.

## Chola — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & 55, సూపర్ B-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032. T.N.

### ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మక స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/ న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.లు HL24JAG000116615 1. శ్రీమతి/ శ్రీ దుండి ధన్ రాజ్ 2. శ్రీమతి/ శ్రీ దుండి దివ్య చిరునామా : ఇం.నం. 1-14/7/10, గ్రామం : ముప్కాల్, మండలం : ముప్కాల్, బైపాస్ రోడ్, నిజామాబాద్, తెలంగాణ-503 218, ఇం.నం. 1-14/7/10, ప్లాట్ నెం. 17 భాగం, సర్వే నం. 34 & 45, ముప్కాల్ గ్రామం & మండలం, నిజామాబాద్ జిల్లా, ముప్కాల్ గ్రామం, ముప్కాల్ మండలం, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ-503 218. | తేది: 11.02.2025 నాటికి రూ. 23,04,727/- (రూపాయలు ఇరవై మూడు లక్షల నాలుగు వేల ఏడు వందల ఇరవై ఏడు మాత్రమే) | నిజామాబాద్, ఆర్మూర్ సబ్ జిల్లా పరిధిలో నిజామాబాద్, ముప్కాల్ గ్రామం మరియు మండలం వద్దగల 133 చ.గ.ల విస్తీర్ణం, 600 చ.అ.ల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా విస్తీర్ణం, సర్వే నెం.34 & 35లో ఇం.నం. 1-14/7/10 (భాగం) గల నివాస గృహము. సరిహద్దులు: తూర్పు: 24' రోడ్డు, పడమర: ప్లాట్ నెం.14 (భాగం), ఉత్తరం: ప్లాట్ నెం.17 (భాగం), దక్షిణం: ప్లాట్ నెం.18 (భాగం). | నిర్మాణాత్మక స్వాధీనత | రూ.28,64,700/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల ఏడు వందలు మాత్రమే) / రూ.2,86,470/- (రూపాయలు రెండు లక్షల ఎనభై ఆరు వేల నాలుగు వందల డెబ్బై మాత్రమే) | 03.02.2026న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |

తనిఖీ తేది & సమయం : 31.01.2026న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన — కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేదీ : 02.02.2026న సా.05.00 గం॥ల లోగా.

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు శ్రీ మారం శ్రీనివాస్, సంప్రదించు మొబైల్ నెం.9618237560 మరియు ఇ-మెయిల్ : maramsrinivas@chola.murugappa.com శ్రీ మహేష్ రెడ్డి సెల్ : 9704405050, శ్రీమతి కోమల్ శర్మ, మొబైల్ నెం.8870464652 వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది : 07.01.2026
ప్రదేశం: నిజామాబాద్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్


# ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం పథకం ప్రారంభం



## జీవితాంతం ఆదాయం భీమా రక్షణ

**హైదరాబాద్, జనవరి7 (నినాదం) :** భారతీయ జీవిత బీమా సంస్థ ఒక కొత్త పొదుపు పథకాన్ని ప్రవేశ పెట్టింది. భారతీయ జీవిత బీమా సంస్థ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నిర్వహణ సంచాలకులు ఆర్. దొరైస్వామి ఈ నూతన పథకమైన "జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం "ను జనవరి 6, 2026న దేశవ్యాప్తంగా ప్రారంభించారు. ఇది లాభాల్లో వాటా లేని, మార్కెట్ ఒడిదుడు కులతో సంబంధం లేని, వ్యక్తిగత పొదుపు జీవితకాల బీమా పథకం. ఈ పథకం కింద పాలసీ కాలవ్యవధిలో హామీ ఇవ్వబడిన అదనపు మొత్తాలు జమ చేయబడతాయి. దీని గుర్తింపు సంఖ్య 512N392V01. ఈ పథకం ద్వారా జీవితాంతం ఆదాయంతో పాటు జీవితకాలం పొడవునా బీమా రక్షణ లభిస్తుందని ఎల్ఐసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పథకాన్ని 30 రోజుల వయస్సు ఉన్న శిశువుల నుండి 65 ఏళ్ల వయస్సు గల వారు తీసుకోవచ్చునని, కనీస ప్రాథమిక హామీ మొత్తం ఐదు లక్షల రూపాయలుగా కాగా, గరిష్ట మొత్తానికి ఎటువంటి పరిమితి లేదని, పాలసీ అమలులో ఉన్న కాలంలో ప్రతి పాలసీ సంవత్సరం చివరిలో ప్రతి వెయ్యి రూపాయల ప్రాథమిక హామీ మొత్తానికి 40 రూపాయల చొప్పున హామీ ఇవ్వబడిన అదనపు సొమ్ము ప్రతి సంవత్సరం చివరన జమ అవుతుందని వివరించింది. పాలసీదారులు తమ అవసరాలకు అనుగుణంగా రెండు రకాల ఆదాయ ప్రయోజనాలలో ఒకదానిని ఎంచుకోవచ్చునని, మొదటి ఆప్షన్ కింద ఏటా ప్రాథమిక హామీ మొత్తంలో 10 శాతాన్ని నిర్ణీత కాలం తర్వాత రెగ్యులర్ ఆదాయంగా పొందవచ్చునని, రెండవ ఆప్షన్ కింద ఆ 10 శాతం ఆదాయాన్ని తీసుకోకుండా సంస్థ వద్దే జమ చేసుకోవచ్చని, ఇలా జమ అయిన మొత్తంపై సంస్థ ఏటా 5.5 శాతం వడ్డీని చక్రవడ్డీ పద్ధతిలో ఎల్ఐసీ చెల్లిస్తుందని దీనిని పాలసీదారుల అవసరమున్నప్పుడు వెనక్కి తీసుకోవచ్చునని పేర్కొంది. ఒకవేళ పాలసీ అమలులో ఉన్న సమయంలో పాలసీదారు మరణిస్తే, మరణానంతర హామీ మొత్తంతో పాటు అప్పటి వరకు జమ అయిన అదనపు సొమ్ము వారసులకు చెల్లిస్తారని, మరణానంతర హామీ మొత్తం అనేది ప్రాథమిక హామీ మొత్తం లేదా ఒకేసారి చెల్లించిన ప్రీమియంకు 1.25 రెట్లు, వీటిలో ఏది ఎక్కువైతే అదిగా పరిగణించబడుతుందని తెలిపింది. పాలసీ కాలపరిమితి ముగిసే వరకు పాలసీదారు జీవించి ఉంటే మెచ్యూరిటీ హామీ మొత్తంతో పాటు అదనపు సొమ్మును చెల్లిస్తారని, అదనపు నగదు అవసరాల కోసం ఈ పథకంపై అప్పు తీసుకునే సదుపాయం కూడా ఉందని తెలిపింది. అలాగే అదనపు ప్రీమియం చెల్లించడం ద్వారా ప్రమాద వశాత్తు మరణం లేదా వైకల్యం టర్మ్ ఇన్స్యూరెన్స్ వంటి అదనపు రక్షణలు కూడా పొందవచ్చునని, ఈ పథకం జనవరి 12, 2026 నుండి కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుందని, ఆసక్తి గలవారు సంస్థ ఏజెంట్లు లేదా అధికారిక వెబ్సైట్ ద్వారా దీనిని కొనుగోలు చేయవచ్చునని ఎల్ఐసీ పేర్కొంది.

# శ్రీచైతన్య ఆధ్వర్యంలో ఇన్ఫినిటీ లెర్న్ 'ఇన్ఫినిటీ వన్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి7 (నినాదం) :** హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ విద్యా సంస్థ శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ యొక్క డిజిటల్ లెర్నింగ్ విభాగమైన ఇన్ఫినిటీ లెర్న్, విద్యార్థుల కోసం 'ఇన్ఫినిటీ వన్' పేరుతో ఒక సరికొత్త ప్రీమియం 1:1 ఆన్లైన్ ట్యూషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి రూపొందించబడిన ఈ కార్యక్రమం సీబీఎస్ఈ ఫౌండేషన్, జేఈఈ మరియు నీట్ వంటి విభాగాలలో సమగ్ర శిక్షణను అందిస్తుంది. నేటి విద్యా విధానంలో కేవలం కంటెంట్ లభ్యత మాత్రమే సరిపోదని, విద్యార్థులకు వ్యక్తిగత శ్రద్ధ మరియు సరైన సమయంలో ఫీడ్ బ్యాక్ అవసరమని గుర్తించి ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ 'ఇన్ఫినిటీ వన్' ప్లాట్‌ఫారమ్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేకంగా కేటాయించిన ఉపాధ్యాయులతో సంపూర్ణ లైవ్ క్లాసులు లభిస్తాయి, దీనివల్ల ప్రతి విద్యార్థి తమ స్వంత వేగానికి అనుగుణంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకోవచ్చు. విద్యార్థి యొక్క ప్రస్తుత విద్యా స్థాయిని అంచనా వేసే డయాగ్నోస్టిక్ ప్రక్రియతో ప్రారంభమై, పాఠశాల సిలబస్ మరియు పోటీ పరీక్షల లక్ష్యాలను అనుసంధానిస్తూ ఒక వ్యక్తిగత లెర్నింగ్ ప్లాన్‌ను ఈ సంస్థ సిద్ధం చేస్తుంది. కేవలం బోధనకే పరిమితం కాకుండా, రికార్డ్ చేసిన సెషన్లు, 24 గంటల సందేహ నివృత్తి, చేతివ్రాత జవాబు పత్రాల మూల్యాంకనం మరియు ప్రోగ్రెస్ స్కానర్ వంటి అత్యాధునిక సాంకేతిక సదుపాయాలను ఇన్ఫినిటీ లెర్న్ అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యంగా 11 మరియు 12వ తరగతి విద్యార్థుల కోసం పరీక్షల ఒత్తిడిని తగ్గించే విధంగా పనితీరు విశ్లేషణతో పాటు మానసిక శ్రేయస్సును మెరుగుపరిచే వెల్బీయింగ్ సెషన్లను కూడా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల సీఈఓ సుష్మ బొప్పన మాట్లాడుతూ, విద్యార్థుల బలాలు మరియు ఆసక్తులకు అనుగుణంగా వారికి మార్గదర్శకత్వం చేస్తూ బలమైన పునాది వేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండింగ్ సీఈఓ ఉజ్వల్ సింగ్ ఈ కార్యక్రమ విశిష్టతను వివరిస్తూ, కేవలం సిలబస్ పూర్తి చేయడం కంటే విద్యార్థి ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించి ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కల్పించడమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. సుమారు 10 లక్షల మంది పెయిడ్ సబ్స్క్రైబర్లు కలిగిన ఇన్ఫినిటీ లెర్న్, ఈ నూతన ప్లాట్‌ఫారమ్ ద్వారా విద్యార్థులను పరీక్షలకే కాకుండా జీవితాంతం ఉపయోగపడే అభ్యాసానికి సిద్ధం చేస్తోంది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన సర్పంచ్

**మల్హర్, జనవరి7 (నినాదం):** మండలంలోని అడ్వాల పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మందరపు పోశయ్య కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, నూతన సర్పంచ్ అజ్మీరా సారక్క, వార్డు సభ్యులతో కలిసి పరమర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసి అన్నివిధాలా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు రాజేందర్ వార్డు సభ్యులు, కొప్పుల తిరుమల-రణధీవ్ బీ ఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీర శంకర్, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, నాయకులు బానోతు సమ్మయ్య , ఇప్పు కృష్ణకర్, అజ్మీరా రాజు, అడ్వాల మల్లయ్య, అజ్మీర రామ్ చరణ్ , కూన రవి ,గంట నాగేష్ , పెరుమల లింగయ్య,మంద్రపు మల్లేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఉప సర్పంచుల ఫోరం కైవసం చేసుకున్న కాంగ్రెస్

**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** తొగుట మండలంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు లిదుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి ఆధ్వర్యంలో ఉపసర్పంచుల ఫోరం ఏర్పాటు చేశారు. తాము మాట్లాడుతూ ప్రజా పాలనలో జరిగే ప్రతి సాక్ష్యమే పథకాలను ప్రతి పేదవాడికి అందేలాగా కృషి చేస్తామన్నారు. ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులుగా జంకని అమరేందర్ ( బండారుపల్లి ఉపసర్పంచ్), ఉపాధ్యక్షులుగా తోయేట శ్రీనివాస్, ( గోవర్ధనగిరి ఉపసర్పంచ్),ప్రధాన కార్యదర్శిగా ఏండి.గౌస్ పాషా ( ఎల్లారెడ్డిపేట ఉపసర్పంచ్),కోశాధికారిగా యాసరేణి మురళి ( లింగంపేట ఉపసర్పంచ్),కార్యదర్శిగా నూనె శ్యామల ఆంజనేయులు ( జెప్తిలింగారెడ్డిపల్లె ),గౌరవ అధ్యక్షులుగా బండారి తిరుపతి ( తొగుట ఉపసర్పంచ్),సలహాదారులుగా ఏం,డి గౌసొద్దిన్ ( లింగాపూర్ ఉపసర్పంచ్), బోదాస్ నాగరాజు ( రాంపూర్ ఉపసర్పంచ్), బోయినీ కవిత బాలరాజు( తుక్కాపూర్ ఉపసర్పంచ్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, గౌరవ సర్పంచులు రాంపురం రమేష్, గొడుగు జయమ్మ నర్సింలు,చిక్కుడు మస్తి కళావతి స్వామి,పాగల శోభా కొండల్ రెడ్డి,లాచోళ్ళ రవీందర్,సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, భూపాల్ రెడ్డి,పబ్బతి మల్లారెడ్డి, సిద్ధి శ్రీనకర్ రెడ్డి,భారత్ తేజ, మధు,తదితరులు పాల్గొన్నారు.


## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600015, www.hindujahousingfinance.com / CIN U65922TN2015PLC100093

### అనుబంధం-4 — స్వాధీన ప్రకటన

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ ఏపిఏన్ నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీన తేది |
|---|---|---|---|
| 1 | [illegible] | 10/10/2025 Rs. 9,09,706/- | 03.01.2026 |
| 2 | [illegible] | 10/10/2025 Rs. 9,58,903/- | 03.01.2026 |
| 3 | [illegible] | 10/10/2025 Rs. 9,90,690/- | 03.01.2026 |
| 4 | [illegible] | 10/10/2025 Rs. 37,91,136/- | 05.01.2026 |
| 5 | [illegible] | 10/10/2025 Rs. 11,06,608/- | 03.01.2026 |
| 6 | [illegible] | 10/10/2025 Rs. 13,24,704/- | 06.01.2026 |
| 7 | [illegible] | 10/10/2025 Rs. 15,39,175/- | 07.01.2026 |

తేది: 08.01.2026 — (అధీకృత అధికారి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL — 201, 2వ అంతస్తు, శ్రీ సన్ స్క్వేర్, ఆర్ టవర్, సర్వే నెం.88, మాదాపూర్, హైదరాబాద్ - 81.

### స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) క్రింద స్థిరాస్తి)

తేది: 07-01-2026
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్ !

సంపాదకీయం

అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరి స్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷-ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేదు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.

# రాజకీయ మేధావి మధు లిమాయె

## జనవరి 8.. మధు లిమాయె వర్ధంతి



మధు లిమాయె పూణే పట్టణంలో 1922 మే 1వ తేదీన జన్మించారు. ఆయన పూర్తి పేరు మధుకర్ రామచంద్ర లిమాయే. మధులి మాయె స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న, కాంగ్రెస్ ను ముఖ్యంగా ఇందిరా గాంధీని వ్యతిరేకించిన ప్రముఖ వ్యక్తులలో ఒకరు. ఆయన సోషలిస్ట్ వ్యాసకర్త, సామాజిక కార్యకర్త. పూణే లోని ఫెర్గుసన్ కళాశాల నుండి విద్యను పూర్తి చేసారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడం వల్ల చదువుకు అంత రాయం ఏర్పడింది. 1940 నుండి 1945 మధ్య కాలంలో నాలుగు సంవత్సరాల జైలు జీవితం కూడా గడిపారు. గోవా విముక్తి ఉద్యమం లో పాల్గొని చాలాకాలం జైలు జీవితం అనుభవించారు. కాంగ్రెస్ పార్టీలో 1938-1939 లలో సభ్యునిగా ఉన్నారు. తర్వాత రాం మనోహర్ లోహియా సోషలిష్ట్ పార్టీలో ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. సోషలిస్టు నేత రామ్ మనోహర్ లోహియా అనుయాయు లైన జార్జ్ ఫెర్నాండెజ్, మధు లిమాయే, రాజ్ నారాయణ్‌లు ఎప్పుడూ కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ వచ్చారు. సోషలిస్టు ఉద్యమంలో అంబేద్కర్ ఆవశ్యకతని గుర్తించిన మొదటి వ్యక్తి బహుశ మధు లిమాయే నేమో. 'కమ్యూనిస్టు మానిఫెస్టో' ఎంత ముఖ్యమో అంబేద్కర్ 'కుల నిర్మూలన' కూడా అంతే ముఖ్యమని లిమాయే ప్రకటించారు. అంబేద్కర్ కుల నిర్మూలన కోరుకున్నారు. ఎందుకంటే కుల నిర్మూలన జరగకుండా దేశంలో వర్గాలు ఏర్పడవని, వర్గ పోరాటమూ సంభవించదని భావించారు. గోవా విముక్తి ఉద్యమంలో పాల్గొని చాలాకాలం జైలు జీవితం అనుభవించారు. మధు లిమాయే బీహార్ లోని బంక లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. మధులిమాయే 1964-1979 తన లోక్ సభ పదవి కాలంలో ఉత్తమమైన వక్తగా ప్రజా సమస్యలు తెలుపడంలో చురుకైన పార్లమెంటేరియేన్ గా పేరు గడించారు. అత్యవసర పరిస్థితి సమయంలో 1975 నుంచి 1977 వరకు జైలులో వున్నారు. తర్వాత జయప్రకాశ్ నారాయణ నాయ కత్వంలో ప్రతిపక్ష పార్టీలను సమైక్య పరిచే ప్రయత్నంలో ప్రముఖ పాత్ర పోషించారు. జార్జ్ ఫెర్నాండెజ్ తో పాటు వివిధ అంశాలపై పని చేసేవారు. అత్యవసర పరిస్థితి తర్వాత కేంద్రంలో అధికారం చేజిక్కించుకున్న జనతా ప్రభుత్వంలో ముఖ్య పాత్రలు పోషించాడు. మొరార్జీ దేశాయ్ నేతృత్వంలో ఏర్పడిన జనతా ప్రభుత్వం 1979 సంవత్సరంలో కూలి పోవడానికి, జనతా పార్టీలో చీలిక రావటంలో ...జనసంఘ్ - రాష్ట్రీయ స్వయం సేవక్ పార్టీ ద్వంద సభ్యత్వాల కారణాలలో మధులిమాయే పాత్ర ప్రధానమైనది.. జనతా పార్టీలో భాగమైన వారు ఇతర పార్టీలలో గాని, రాజకీయ సంస్థలతో గాని భాగస్వామ్యంలో ఉండరాదని, మురార్జీ దేశాయ్ నేతృత్వంలో ఏర్పడిన జనతా సంకీర్ణ ప్రభుత్వం అధికారం నుండి దింపడంలో రాజ నారాయణ్ కృష్ణ కాంత్ తదితర సహచరులతో కలిసి ప్రణాళికలు రూపొందించి సఫలమయ్యారు. జనతా పార్టీలో భాగస్వాములైన జనసంఘ్ నాయకులు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ((ఆరెస్సెస్) సభ్యులుగా ఉండడంతో ద్వంద్వ సభ్యత్వంపై మధులిమాయే లాంటి నేతల అభ్యంతరాలు 1979 లో జనతా ప్రభుత్వం పతనానికి, జనతా కూటమి పతనానికి దారితీసింది. ఇందిరా గాంధీని ఓడించే ఏకైక లక్ష్యంతో, భిన్న భావజాలాలు కలిగిన పార్టీల కలయికతో ఏర్పడిన జనతా పార్టీ కిచిడీలాంటిదేనని ఆయన నొక్కి చెప్పారు. ఇందిర ఓడి పోవడంతో జనతా పార్టీ చీలిపోవడం ప్రారంభమయింది. వాస్తవానికి లోక్‌సభలో మొరార్జీ దేశాయి ప్రభుత్వానికి మద్దతు నివ్వమని జార్జి ఫెర్నాండెజ్‌కు సలహా ఇచ్చింది మధు లిమాయే. అయితే ఇది జరిగిన కొద్ది గంటలకే సోషలిస్టు నాయకులు మొరార్జీ ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించు కున్నారు.

మధు లిమాయే రాజకీయ సిద్ధాంతం, లౌకిక జాతీయవాదం, భారత దేశం యొక్క లౌకిక ఆధారాలపై ఆయనది రాజీలేని వైఖరి. ఆయన రాజ్యాంగంలోని లౌకిక పునాదుల పరిరక్షణకు సంపూర్ణ మద్దతు ఇచ్చారు. కుల వ్యవస్థకు తన లాంటి సోషలిస్టు ప్రధాన శత్రువని ప్రకటించారు. కుల వ్యవస్థ, దాని ఆధారంగా ఉన్న అసమానతలను కూల్చివేసే వరకు భారత దేశంలో ఆర్థిక మరియు సామాజిక సమానత్వం ఉండదని దృఢమైన అభిప్రాయమని నొక్కి చెప్పారు. మధు లిమాయే తన జీవితమంతా పౌర స్వేచ్ఛ కోసం పోరాడేవారు. పౌరుల స్వేచ్ఛ కోసం దిగువ కోర్టుల నుండి హై కోర్టులలో, సుప్రీం కోర్టులో తన కేసులను వాదించారు. విజయం సాధించారు. మధు లిమాయే విదేశీ విధానంలో... అలీన దేశాల సూత్రములపై ఆధారం, వలసవాద వ్యతిరేకత, ప్రజలందరికీ స్వేచ్ఛ, నిరాయుధీకరణ, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక ప్రయోజనాల రక్షణ, ప్రపంచ శాంతి మున్నగు వాటిలో గట్టి నమ్మకం ఉండేది. రాజకీయ - ఆర్థిక సామ్రా జ్య వాదానికి వ్యతిరేకంగా వలస రాజ్యాల ప్రజల పోరాటం యొక్క పొడిగింపు అయినందున, భారత దేశం తమ విదేశాంగ విధానములో దృఢ వైఖరిని తీసుకోవాలి అని ఆయన పేర్కొనే వారు. మధులిమాయె రాజకీయ నాయకు నిగా కాక రచయితగా ఆంగ్లము, హిందీ, మరాఠి భాషలలో పుస్తకా లను రచించారు. 1997లో భారత ప్రభుత్వం లిమాయే జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపు విడుదల చేసింది. మధు లిమాయే 1995 జనవరి 8 న్యూఢిల్లీలో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్.. 9440595494**

# లాటిన్ అమెరికా దేశాల్లో గందరగోళం

**వెనిజువెలాపై దాడి చమురు కోసమే అన్న ప్రచారం**

**గ్రీన్‌లాండ్ కోసం పావులు కదుపుతున్న ట్రంప్**




**న్యూఢిల్లీ, జనవరి 7 (నినాదం):** వెనిజువెలాపై దాడి నేపథ్యంలో లాటిన్ అమెరికా దేశాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన నెలకొల్పే చర్యగా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. వెనిజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా అమెరికా చెప్పిన కట్టుకథలనే వల్లిస్తున్నాయి. వెనిజువెలాలో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన మరియా కొరీనా మచాడోకు నోబెల్ బహుమతి వచ్చాక, అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుక పలుకులు పలికిస్తున్నది. పశ్చిమ దేశాల మీడియాకు అవే వేదవాక్కులుగా చెబుతున్నది. వెనిజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు అమెరికా సంస్థలు గత కొంతకాలంగా పాటపాడుతున్నాయి. డ్రగ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డిఇఏ) తాజా నివేదికలో కూడా పేర్కొన్నది. అయితే ఐరాస వంద పేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ కథనాలు అందిస్తున్నాయి. నోబెల్ పురస్కారం అందుకున్న మచాడో ఎప్పటి నుంచో అక్కడ పోరాటం చేస్తున్నారు. దీనిని మాత్రమే సాకుగా చూపుతున్నారు. ఒకవేళ అదే నిజం అయితే అక్కడి పౌరులకే స్వేచ్ఛను ఎంచుకునే అవకాశం ఇవ్వాలి. మచాడో నాయకత్వాన్ని సమర్థించి ఉంటే ట్రంప్ పరపతి పెరిగేది. గత పాతిక సంవత్సరాలుగా వెనిజులా కొరకరాని కొయ్యగా తయారైంది. క్యూబా చమురు అవసరాలు తీరుస్తున్నది, పెద్ద మొత్తంలో చైనాకు సరఫరా చేస్తున్నది, ఒక్క వీటికే కాదు, ఎవరు వస్తే వారికి విక్రయిస్తున్నది. మన దేశం 2024లో 140 కోట్ల డాలర్ల మేర చమురు దిగుమతి చేసుకుంది. ట్రంప్ బెదిరించటంతో 2025లో 81 శాతం తగ్గించింది. ఏతావాతా చూస్తే అక్కడి చమురు నిక్షేపాలను తన గుప్పిట పెట్టుకునే ఎత్తుగడతోనే ట్రంప్ దాడికి తెగించాడు. నిజానికి ప్రపంచం మొత్తానికి సరఫరా చేయగిలేంత నిల్వలు వెనిజెవెలాలో ఉన్నాయి. వీటిని సద్వినియోగం చేసుకుని, వ్యాపారం చేసివుంటే వెనిజులా గల్ఫ్ దేశాలను మించి ఆర్థికంగా ఎదిగేది. అయితే అక్కడి కమ్యూనిస్టులు దీనిని అడ్డుకోవడంతో దుర్భర పరిస్తితి ఏర్పడింది. ప్రజలు వసలపోయే వరకు వచ్చింది. చావెజ్ వచ్చాక ఈ దుస్థితి ఏర్పడింది. భద్రతా మండలిలో ఒక శాశ్వత రాజ్యంగా ఉండి మరో సర్వసత్తాక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిందంటే ఐరాస ఉండీ లేనట్లే. తాను భాగస్వామిగా ఉండి నెలకొల్పిన అనేక సంస్థలు అనివార్యమై తనకే అడ్డుపడు తుండటంతో క్రమంగా అమెరికా వాటిని దెబ్బతీస్తున్నది. వెనిజులాను ఆక్రమించటం ప్రపంచ బలహీనతకు చిహ్నంగా చూడాలి. రష్యాను శాసించలేదని ఉక్రెయిన్ సంక్షోభం వెల్లడించింది. చైనా మిలిటరీ రీత్యా కూడా బలపడుతున్నది. ఈ రెండూ కలసి వాషింగ్టన్‌ను సవాలు చేస్తున్నాయి. మెరికా ఎత్తుగడల గురించి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి. మదురోను పట్టుకోవటం కాదని, అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి. చైనాను దెబ్బ తీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్ అందకుండా ఇప్పటికే ఒక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలో చమురు దిగుమతి చేసుకొనే దేశాలలో చైనా అగ్రస్థానంలో ఉంది. వెనిజులా ఒక ప్రధాన సరఫరాదారు, అక్కడ చైనా పెట్టుబడులు కూడా ఉన్నాయి. అక్కడి చమురును స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయవచ్చు. మరో ప్రధాన సరఫరాదారు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాన్ని ఆక్రమించుకొనేందుకు అమెరికా చూస్తున్నది. ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యాను కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ఉంది. దానిలో భాగంగానే ఉక్రెయిన్‌లో కోరిన ప్రాంతాలను అప్పగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరుతెన్నులు ఉన్నాయి. అమెరికా చెలగాటం తమకు ప్రాణగండంగా ఐరోపా భావిస్తే ప్రపంచ రాజకీయాలే మరో మలుపు తిరుగుతాయి. మొత్తం మీద చెప్పాలంటే చైనాకు చమురు దొరక్కుండా చేయాలనే ఎత్తుగడలో అమెరికా ఉందని, వెనిజెలాపై దాడితో స్పష్టం అవుతోంది. భారత్ మీద తాను ఆగ్రహంగా ఉన్నట్లు వారికి తెలుసని ఈ సందర్భంగా ట్రంప్ చేసిన ప్రకటన నరేంద్ర మోడీని మరింతగా ఇరకాటంలోకి నెట్టింది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపివేయించానని పదే పదే చెప్పిన ట్రంప్ వాణిజ్య ఒప్పందం గురించి ఇంకా పట్టుబడుతూనే ఉన్నాడు. ఒకవైపు పాకిస్తాన్, మరో వైపు నుంచి బంగ్లాదేశ్‌ను మన మీదకు ఉసిగొల్పుతున్నాడు. అమెరికా ఒక దేశాధ్యక్షుడిని పదవి నుంచి కూల్చివేయటం నికోలస్ మదురోతోనే ప్రారంభం కాలేదు. ఇదే ఆఖరిదీ కాబోదు. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు మన ముందున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనాలోని గాజా, వెస్ట్ బ్యాంక్, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనిజులా లపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్నదిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తం మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించుకొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది.

## భారతీయ గ్రంథలు..

# కీర్తి సంకేతాలు

**36వ విజయవాడ పుస్తక మహోత్సవం**

అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక'' అని ఆర్యోక్తి అక్షరం ఒక శక్తివంత మైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక ్ఠమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వ హించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్ధశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి', పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాధా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెప లాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథనికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర్ణయ మవుతుంది. తాళపత్ర, బూర్జ పత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి శిథిలా లైతే, తిరిగి ప్రతి లేఖనాలవు తాయి. మనిషి అజ్ఞానంతోనో, తెలియకో, విలువ స్వార్ధపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదు కదా. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులైనాయి, చైనా, టిబెట్, ఆఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీస్కు_ళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రౌతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్తానత్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథ సాహిత్యం, గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏ జాతీ, ఏ దేశం, భారత దేశానికి సాటి రావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృ తిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాల యాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడు కునేది. రాజమండ్రి పుస్తక ప్రదర్శన నిలిపి వేయడంతో నేషనల్ బుక్ ట్రస్ట్ సహాయంతో 1989 అక్టోబరు 29 నుంచి నవంబరు 8 వరకు విజయవాడలో మొదటి పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఆ స్ఫూర్తితో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిఏటా విజయ వాడ పుస్తక మహోత్సవం గత 34 ఏళ్లుగా విజయ వాడ నగరంలో కొనసాగించడం అభినందనీయం. ఈ ఏడు జనవరి 2 నుంచి 12 వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విజయవాడ బుక్ ఎగ్జిబిషన్ కొనసాగుతుంది. ఈ ఏడాది 294 స్టాళ్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు అకడమిక్ పుస్తకాలు కొనుగోలు చేస్తున్నారు. బహు భాషలు, రచయితలు, గ్రంథలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొక విజ్ఞాన విశ్వమే అవుతుంది. అందుకే చాలా మందికి ప్రీతిపాత్రం గ్రంథల జాతరా. కొనే వారు, చదివే వారు, సంరంభాన్ని కన్నుల పండువగా తిలకించే వారు, కౌటుంబిక, స్నేహ, ప్రేమికుల, విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీ కారుల బృందాలు ఒక్క చోట కలిసి పండుగ చేసుకునే పుస్తక మేళాకు వెళ్ళిన వారికి మరచిపోలేని అనుభూతులను మిగులుస్తుంది అనేది నూటికి నూరు పాళ్ళు నిజం.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# మామిడిపూడి బహుముఖ సేవలు

**జనవరి 8.. మామిడిపూడి వేంకట రంగయ్య జయంతి**



మామిడిపూడి వేంకట రంగయ్య (1889ఉ1981) 20వ శతాబ్దపు ప్రముఖ భారతీయ చరిత్రకారుడు, విద్యావేత్త, ఆర్థికవేత్త, రాజనీతి శాస్త్రవేత్త, విశిష్ట రచయిత. ఆయన చరిత్ర రచన, సాహిత్యానికి చేసిన కృషి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అపురూపమైన పేజీగా నిలిచింది. ఆయన రచనలు నేటికీ చారిత్రక, విద్యా ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

**ప్రారంభ జీవితం, విద్యాభ్యాసం**

మామిడిపూడి వేంకట రంగయ్య నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా పురిణి గ్రామంలో 1889 జనవరి 8న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు వెంకటేశం, నరసమ్మ. బాల్యంలోనే ఆయనకు తెలుగు, సంస్కృత భాషలపై మక్కువ పెరిగింది. అనంతరం మద్రాసు పచ్చయప్ప కళాశాలలో చేరి చరిత్ర, ఆర్థిక శాస్త్రాల్లో మంచి ప్రతిభ చూపారు. 1907లో బి.ఎ. పరీక్షలో మొదటి తరగతిలో ఉత్తీర్ణులై తన విద్యా విషయంలో స్ఫూర్తిదాయకమైన శిక్షణ అందుకున్నారు. **ఉద్యోగ జీవితం...**

**కాకినాడలో ప్రారంభం:**

వేంకట రంగయ్య తన విద్యా సేవా జీవితాన్ని కాకినాడలోని పిఠాపురం రాజావారి కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా 1910లో ప్రారంభించారు. ఆయనకు విద్యార్థుల చరిత్రపై ఆసక్తి కలిగించడంలో అద్భుత నైపుణ్యం ఉండేది. 1914లో విజయనగరం మహారాజా కళాశాలలో ఆర్థిక మరియు రాజనీతి శాస్త్ర విభాగానికి ప్రొఫెసర్‌గా చేరారు. ఆయన విద్యా బోధనలో కొత్త మార్గాలను అందిస్తూ, అప్పటి విద్యార్థులను జాతీయ చైతన్యంతో ప్రభావితం చేశారు.

ంధ్రా విశ్వవిద్యాలయంలో చరిత్ర, రాజనీతి శాస్త్ర శాఖలో రీడర్, ప్రొఫెసర్‌గా పనిచేసి ఆ శాఖకు ప్రగతి దిశలో దారి చూపారు. అనంతరం బొంబాయి విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర విభాగం అధిపతిగా పనిచేశారు.

**చరిత్రకారునిగా కృషి:**

వేంకట రంగయ్య చరిత్ర రచనకు శాస్త్రీయ దృక్పథన్ని అవలంబించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని, ఆంధ్రప్రదేశ్ చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో అధ్యయనం చేసి, వివరణాత్మక గ్రంథలను రాశారు.

**ప్రధాన రచనలు:**

ఆంధ్రలో స్వాతంత్ర్యోద్యమం ఉ ఈ నాలుగు సంపుటాల గ్రంథం ఆంధ్ర ప్రాంతంలో స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రకు ప్రధాన మైలురాయిగా నిలిచింది. భారత స్వాతంత్ర్య సమరగాథ ఉ మూడు సంపుటాలలో భారత స్వాతంత్ర్య సమరాన్ని వివరిస్తూ గొప్ప చారిత్రక సమాచారం అందించారు. ఆర్థిక విధానాలపై ప్రగతిశీల ఆలోచనలను ప్రతిబింబిస్తుంది. సంఘ సంస్కరణలు ఉ ఆంధ్రజాతి చైతన్యం, సమాజంలోని మార్పులపై వెలుగు పడే గ్రంథం.

**విద్యావేత్తగా విశేషాలు:**

వేంకట రంగయ్య పాఠశాలల స్థాపనకు, పాఠ్య ప్రణాళికల అభివృద్ధికి కృషి చేశారు. విద్యార్థుల చరిత్ర జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రాల్లో వారిలో చైతన్యం కలిగించారు.

**సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశం:**

వేంకట రంగయ్య "సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశం"కు సంపాదకవర్గ అధ్యక్షులుగా వ్యవహరించి, 1958లో తొలి సంపుటాన్ని వెలువరించారు. ఇది తెలుగు భాషలో విజ్ఞాన కోశానికి ప్రధానంగా ఉపయోగ పడింది.

**రాజకీయ అవగాహన:**

వేంకట రంగయ్య భారత రాజకీయ వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి, తన రచనల ద్వారా ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ప్రత్యేకంగా "ప్రెస్ బిల్లు"పై ఆయన చేసిన విమర్శలు ప్రభుత్వ విధానాలపై ప్రజలకు అవగాహన కలిగించాయి.

**గౌరవాలు:**

1968లో భారత ప్రభుత్వం వేంకట రంగయ్యను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. ఇది ఆయన చేసిన సేవలకు గల గుర్తింపుగా నిలిచింది.

**మరణం:**

మామిడిపూడి వేంకట రంగయ్య 1981 జనవరి 13న హైదరాబాదులో 93వ యేట మరణించారు. మామిడిపూడి వేంకటరంగయ్య జీవితం స్ఫూర్తిదాయకం. చరిత్ర, విద్య, రాజకీయాలు, సాహిత్య రంగాలలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ఆయన రచనలు భావితరాలకు మార్గదర్శకంగా ఉంటాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాల మిస్ట్...9440595494**

# ఫిబ్రవరి1న బడ్జెట్‌పై సందిగ్ధం

**ఆదివారంకావడంతో కొంత చర్చ**

**త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం**

**న్యూఢిల్లీ, జనవరి7 (నినాదం):** పార్లమెంట్ బడ్జె సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నా యి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లో నూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించే వారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదించాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమోదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండటంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.



## ఏపీ లిక్కర్ స్కామ్ కేసు... కోర్టుకు ఎఫ్ఎస్ఎల్ నివేదిక

**నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి డిజిటల్ ఆధారాల సేకరణ**

**అమరావతి, జనవరి 7 (నినాదం):**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి సేకరించిన డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నివేదిక కోర్టుకు చేరింది. ఈ నివేదికను సిట్ అధికారులు తీసుకునే అవకాశం ఉంది.

స్కామ్ బయటపడిన వెంటనే చాలా మంది నిందితులు తమ మొబైల్ ఫోన్లను ధ్వంసం చేశారని, రీసెట్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. అయినా ఆధునిక ఫోరెన్సిక్ సాంకేతికతతో డిలీట్ అయిన డేటా, కాల్ రికార్డులు, చాట్స్, ఫైల్స్‌ను రికవరీ చేసినట్లు సమాచారం. ఈ రికవరీ డేటాలో ఏం ఉందో తెలిస్తే కేసు మరింత లోతుగా సాగే అవకాశం ఉంది.

ఈ రిపోర్ట్ సిట్ చేతికి అందితే... ఆర్థిక లావాదేవీలు, రాజకీయ నాయకులతో సంబంధాలు, లంచాలకు సంబంధించిన ఆధారాలు వెలుగులోకి రావచ్చు. దీంతో ఇప్పటికే నిందితులుగా ఉన్నవారితో పాటు మరికొందరి పెద్ద పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నివేదికలో ఏం బయటపడుతుందోనని రాజకీయ నాయకులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు.



## బంగాళాఖాతంలో అల్పపీడనం

**విశాఖపట్నం, జనవరి 7 (నినాదం):**

ఆగ్నేయ బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో ఏర్పడిన అల్పపీడనం.. తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ఇది పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో బుధవారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తర్వాత 48 గంటల్లో పశ్చిమ–వాయవ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదలొచ్చని పేర్కొంది. అనంతరం ఇది తీవ్ర వాయుగుండంగా బలపడుతుందని, దీని ప్రభావం రాష్ట్రంపై ఉండబోదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అయితే, తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంటుందని, కొన్ని ప్రాంతాల్లో దట్టంగా పొగమంచు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం దక్షిణ కోస్తా, రాయలసీమల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. మిగిలిన ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని అంచనా వేసింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత తగ్గే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.



## అప్పర్ భద్రను అడ్డుకోని జగన్

**సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి**

**మంగళగిరి, జనవరి 7 (నినాదం):**

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను 102 రద్దు చేసిన జగన్ రెడ్డి రాయలసీమకు కట్టప్పగా మిగిలిపోయారని, రాయలసీమ ద్రోహి జగన్ అని సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాయలసీమ ప్రాజెక్టులకు సంబంధించిన కాలువలను వెడల్పు చేసి ఎక్కువ నీటి సామర్థ్యంతో సీమ రైతాంగానికి నీరందించాలనే ఆలోచన జగన్ ఐదేళ్ల పాలనలో చేయలేదు. కొత్త రిజర్వాయర్లు కట్టాలి. ఉన్న రిజర్వాయర్లను రిపేరు చేయాలి. దీని ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఆ పని జగన్ చేయలేదు. కానీ ముఖ్యమంత్రి అయిన వెంటనే జీఓ 365 తెచ్చి 102 ప్రాజెక్టులను రద్దు చేసి రాయలసీమకు, సీమ రైతాంగానికి తీరని ద్రోహం చేశారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"అప్పర్ తుంగ, అప్పర్ భద్ర ప్రాజెక్టులను కర్ణాటక ప్రభుత్వం కడుతున్నా జగన్ రెడ్డి అడ్డుకోలేదు. కనీసం అభ్యంతరం కూడా చెప్పలేదు. అలగనూరు కుంగింది. రూ.36 కోట్లు కేటాయిస్తే పోయేది కానీ జగన్ ఒక్కరూపాయి ఇవ్వలేదు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది చనిపోవడానికి కారణం జగన్. శ్రీశైలం డ్యామ్ రిస్క్‌లో పడే పరిస్థితి వచ్చింది. కొత్తవి కట్టడం కాదు ఉన్న ప్రాజెక్టులను పట్టించుకోలేదు. హంద్రీనీవాను జగన్ రెడ్డి హయాంలో ఎందుకు ఆధునీకీకరించలేదు" అని విమర్శించారు.

రాయలసీమ ఎత్తిపోతల పథకంపై 2020లోనే స్టే తెచ్చామని తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు చెప్పారని, మరి నాలుగేళ్లు అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టి అబద్ధాలు చెప్పుకుంటూ టీడీపీపై అసత్యాలు చెబుతున్నారని అన్నారు. నాలుగేళ్లు కౌంటర్ దాఖలు చేయలేకపోవడంతో నిజమైన రాయలసీమ ద్రోహులు మీరు కాదా అని నిలదీశారు.



## హైవే నిర్మాణంలో రెండు గిన్నిస్ రికార్డులు: చంద్రబాబు

**అమరావతి, జనవరి 7 (నినాదం):**

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారి నిర్మాణం విషయంలో ఎన్‌హెచ్ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు సాధించిందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. బెంగళూరు– కడప– విజయవాడ ఎకనామిక్ కారిడార్ (ఎన్‌హెచ్–544జీ)లో 24 గంటల్లో 10,675 మెట్రిక్ టన్నుల బిట్యూమనస్ కాంక్రీట్ నిరంతరాయంగా వేసినట్లు చెప్పారు. అదేవిధంగా 24 గంటల్లోనే 28.95 లేన్ కిలోమీటర్ల రహదారి ఏర్పాటైందన్నారు. ఈ ఘనత.. దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై భారత ప్రభుత్వ దృక్పథానికి నిదర్శనమని తెలిపారు.

# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

- తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు
- దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి
- దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం
- జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు
- ప్రాజెక్ట్ పనులు పరిశీలించాక మీడియాతో చంద్రబాబు



**ఏలూరు, జనవరి 7 (నినాదం):**

గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడిరచారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడిరచారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్య్ర వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్విస్తే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం

**విశాఖను వాణిజ్యనగరంగా అభివృద్ధి చేస్తున్నాం**

**అభివృద్ధి కోసమే తక్కువ ధరలకు భూములిచ్చాం**

**యువతకు ఉద్యోగాల కల్పన కూడా మా లక్ష్యం**

**మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్ స్పష్టం**



**విశాఖపట్నం, జనవరి 7 (నినాదం):**

అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులను ఆగం చేశారని మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్షించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడికి పెట్టుబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం అని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం అని లోకేశ్ స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అందుకే పనుల్లో వేగం పెంచామని, అభివృద్ధిలో దూసుకు పోతున్నామని తెలిపారు. ఏపిని అగ్రభాగాన నిలబెట్టే క్రమంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.



## అసెంబ్లీకి హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలపై ఎథిక్స్ కమిటీ చర్యలు

**అమరావతి, జనవరి 7 (నినాదం):**

ఏపీ అసెంబ్లీకి హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలపై ఎథిక్స్ కమిటీ చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది. తొలుత నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ అసెంబ్లీ లో భేటీ అయిన ఎథిక్స్ కమిటీ సభ్యులు.. అసెంబ్లీకి రాకుండా వైసీపీ ఎమ్మెల్యేలు జీతాలు తీసుకోవడంపై చర్చించారు. టీఏ, డీఏలు తీసుకోవడంపైనా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆరుగురు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకుంటున్నట్లు గుర్తించారు. వీరికి నోటీసులు ఇచ్చే అంశంపైనా చర్చించారు. త్వరలో నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని నిర్ణయించారు. అయితే ఎథిక్స్ కమిటీ సభ్యుల వివరణ, నిపుణులు, ప్రజాభిప్రాయం తీసుకుని ముందుకెళ్దామని జ్యోతుల నెహ్రూ ప్రతిపాదించారు. అయితే ముందుగా ఇద్దరు సభ్యుల ప్రతిపాదనలు తీర్మానం చేసి తదుపరి భేటీలో చర్చించాలని ఎథిక్స్ కమిటీ నిర్ణయించింది.



## ఓఎన్‌జీసీలో అదుపులోకి రాని మంటలు

**పూర్తిగా ఆర్పేందుకు మరికొన్ని రోజుల సమయం**

**అమరావతి, జనవరి 7 (నినాదం):**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండల వద్ద ఓఎన్‌జీసీ బావిలో చెలరేగిన మంటలు ఇంకా అదుపులోకి రాలేదు. మంటలను ఆర్పేందుకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సాంకేతిక నిపుణుల ప్రయత్నాలు ఫలించలేదు. బుధవారం మూడో రోజు కూడా మంటలు ఎగిసిపడుతూనే ఉన్నాయి. అగ్నిమాపక యంత్రాలతో నిరంతరం నీటిని విరజిమ్మే ప్రక్రియను కొనసాగిస్తున్నారు. మంటలు పూర్తిగా ఆర్పేందుకు మరికొన్ని రోజుల సమయం పట్టే అవకాశముందని సంబంధిత అధికారులు భావిస్తున్నారు. కాగా బ్లోఅవుట్ ప్రాంతానికి వెళ్లేందుకు అత్యవసర రహదారి ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 8 లక్షలు మంజూరు చేసింది. మంటల వల్ల కిలోమీటర్ దూరం వరకు ఉన్న ఇళ్ల వద్దకు వెళ్లి అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించేందుకు ప్రత్యేక బృందాల నియమించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులతో ఇరుసుమండలో పంట నష్టం అంచనా వేస్తున్నారు. మరోవైపు పరిసర ప్రాంతాల్లో నీరు, గాలి కాలుష్యాన్ని కాలుష్య నియంత్రణ అధికారులు పరిశీలించారు.

## అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవం

**విద్యుత్ దీపాలతో ముఖ్య భవనాల అలంకరణ**

**అధికారులకు సీఎస్ కీలక ఆదేశాలు**



**అమరావతి, జనవరి 7 (నినాదం):**

77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.వి జయానంద్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక ఏర్పాట్లపై సచివాలయంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఈనెల 26న ఉదయం రాజధానిలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయంతం చేయాలని సూచించారు. వేడుకల ప్రాంగణంలో తగిన తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగు దొడ్లు, బారి కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణపై అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే లోక్ భవన్, హైకోర్టు, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, సీఎం క్యాంపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. అంతేగాక సెరిమోనియల్ పెరేడ్‌కు తగిన అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వీలుగా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని ఆయా శాఖల వారీ శకటాల ఏర్పాటు ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. శకటాలకు సంబంధించి గురువారం నాటికి థీమ్స్‌ను సిద్ధం చేసి పంపాలని చెప్పారు. విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ వేడుకల ప్రాంగణంలో అత్యవసర వైద్య బృందాలను, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలని సీఎస్ ఆదేశించారు.

# అమరావతిలో రెండో విడత భూ సమీకరణ

**వడ్డమానులో ప్రారంభించిన మంత్రి నారాయణ .. లక్షన్నర వరకు రుణమాఫీకి మంత్రి హామీ**





**అమరావతి, జనవరి 7 (నినాదం):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణ ప్రారంభమైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ ఈ పక్రియను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల రైతుల నుంచి ప్రభుత్వం సుమారు 16,666 ఎకరాలను సమీకరించనుంది. ఇందుకోసం ఈ రైతుల నుంచి అంగీకార పత్రాలను అధికారులు స్వీకరణ చేపట్టారు. ఈ ఏడు గ్రామాల రైతుల నుంచి స్వీకరించే భూమిని అంతర్జాతీయ క్రీడా పోటీల కోసం వినియోగిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇక్కడే ఒలంపిక్స్ నిర్వహణ కూడా జరుగుతుందని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలని సీఎం చెప్పారన్నారు. రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారని మంత్రి చెప్పారు.ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని భూ సమీకరణ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. గతంలో భూసమీకరణలో భాగంగా స్థానిక రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఇప్పుడు కూడా రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ అడిగారని, సిఎం చంద్రబాబుతో ఈ విషయమై మాట్లాడానని తెలిపారు. ముఖ్యమంత్రి దీనికి అంగీకరించారనీ, ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని ప్రకటించారు. రూ.1.50 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయనున్నామన్నారు. రైతులు భూములపై తీసుకున్న రుణాలను గతంలో రూ.1.5 లక్షల వరకు మాఫీ చేశారని, ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నం జరగాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆకాంక్షించారు. గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్ళడం, నిధులు విడుదల చేయవద్దని వరల్డ్ బ్యాంక్‌కు లేఖలు రాయడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు. గ్రామాల్లోని అంతర్గత నిర్మాణాలు, రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని శ్రావణ్ కుమార్ సూచించారు హరిశ్చంద్రపురం ఈనాం భూములు విషయంలోనూ నిర్ణయం తీసుకోవాలని, తాడికొండ నియోజకవర్గంలో ల్యాండ్ పూలింగ్ చేసిన 3 గ్రామాల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారని శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన చేసిన అన్యాయంపై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్!

సంపాదకీయం

అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరిస్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అమెరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండిరచింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునే దాకా వదిలేట్టుగా లేదు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.

# లాటిన్ అమెరికా దేశాల్లో గందరగోళం



## వెనిజువెలాపై దాడి చమురు కోసమే అన్న ప్రచారం గ్రీన్‌లాండ్ కోసం పావులు కదుపుతున్న ట్రంప్

వెనిజువెలాపై దాడి నేపథ్యంలో లాటిన్ అమెరికా దేశాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజాస్వామ్యం, చట్టబద్దమైన పాలన నెలకొల్పే చర్యగా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. వెనిజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా అమెరికా చెప్పిన కట్టుకతలనే వల్లిస్తున్నాయి. వెనిజువెలాలో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన మరియా కొరీనా మచాడోకు నోబెల్ బహుమతి వచ్చాక, అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుక పలుకులు పలికిస్తున్నది. పశ్చిమ దేశాల మీడియాకు అవే వేదవాక్కులుగా చెబుతున్నది. వెనిజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు అమెరికా సంస్థలు గత కొంతకాలంగా పాటపాడుతున్నాయి. డ్రగ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డిఇఎ) తాజా నివేదికలో కూడా పేర్కొన్నది. అయితే ఐరాస వంద పేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ కథనాలు అందిస్తున్నాయి. నోబెల్ పురస్కారం అందుకున్న మచాడో ఎప్పటి నుంచో అక్కడ పోరాటం చేస్తున్నారు. దీనిని మాత్రమే సాకుగా చూపుతున్నారు. ఒకవేళ అదే నిజం అయితే అక్కడి పౌరులకే స్వేచ్ఛను ఎంచుకునే అవకాశం ఇవ్వాలి. మచాడో నాయకత్వాన్ని సమర్థించి ఉంటే ట్రంప్ పరపతి పెరిగేది. గత పాతిక సంవత్సరాలుగా వెనిజులా కొరకరాని కొయ్యగా తయారైంది. క్యూబా చమురు అవసరాలు తీరుస్తున్నది, పెద్ద మొత్తంలో చైనాకు సరఫరా చేస్తున్నది, ఒక్క వీటికే కాదు, ఎవరు వస్తే వారికి విక్రయిస్తున్నది. మన దేశం 2024లో 140 కోట్ల డాలర్ల మేర చమురు దిగుమతి చేసుకుంది. ట్రంప్ బెదిరించటంతో 2025లో 81 శాతం తగ్గించింది. ఏతావాతా చూస్తే అక్కడి చమురు నిక్షేపాలను తన గుప్పిట పెట్టుకునే ఎత్తుగడతోనే ట్రంప్ దాడికి తెగించాడు. నిజానికి ప్రపంచం మొత్తానికి సరఫరా చేయగిలేంత నిల్వలు వెనిజెవెలాలో ఉన్నాయి. వీటిని సద్వినియోగం చేసుకుని, వ్యాపారం చేసివుంటే వెనిజులా గల్ఫ్ దేశాలను మించి ఆర్థికంగా ఎదిగేది. అయితే అక్కడి కమ్యూనిస్టులు దీనిని అడ్డుకోవడంతో దుర్భర పరిస్తితి ఏర్పడిరది. ప్రజలు వసలపోయే వరకు వచ్చింది. చావెజ్ వచ్చాక ఈ దుస్థితి ఏర్పడిరది. భద్రతా మండలిలో ఒక శాశ్వత రాజ్యంగా ఉండి మరో సర్వసత్తాక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిందంటే ఐరాస ఉండీ లేనట్లే. తాను భాగస్వామిగా ఉండి నెలకొల్పిన అనేక సంస్థలు అనివార్యమై తనకే అడ్డుపడుతుండటంతో క్రమంగా అమెరికా వాటిని దెబ్బతీస్తున్నది. వెనిజులాను ఆక్రమించటం ప్రపంచ బలహీనతకు చిహ్నంగా చూడాలి. రష్యాను శాసించలేదని ఉక్రెయిన్ సంక్షోభం వెల్లడిరచింది. చైనా మిలిటరీ రీత్యా కూడా బలపడుతున్నది. ఈ రెండూ కలసి వాషింగ్టన్‌ను సవాలు చేస్తున్నాయి. మెరికా ఎత్తుగడల గురించి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి. మదురోను పట్టుకోవటం కాదని, అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి. చైనాను దెబ్బ తీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్ అందకుండా ఇప్పటికే ఒక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలో చమురు దిగుమతి చేసుకొనే దేశాలలో చైనా అగ్రస్థానంలో ఉంది. వెనిజులా ఒక ప్రధాన సరఫరాదారు, అక్కడ చైనా పెట్టుబడులు కూడా ఉన్నాయి. అక్కడి చమురును స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయవచ్చు. మరో ప్రధాన సరఫరాదారు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాన్ని ఆక్రమించుకొనేందుకు అమెరికా చూస్తున్నది. ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యాను కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ఉంది. దానిలో భాగంగానే ఉక్రెయిన్‌లో కోరిన ప్రాంతాలను అప్పగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరుతెన్నులు ఉన్నాయి. అమెరికా చెలగాటం తమకు ప్రాణగండంగా ఐరోపా భావిస్తే ప్రపంచ రాజకీయాలే మరో మలుపు తిరుగుతాయి. మొత్తం మీద చెప్పాలంటే చైనాకు చమురు దొరక్కుండా చేయాలనే ఎత్తుగడలో అమెరికా ఉందని, వెనిజెలాపై దాడితో స్పష్టం అవుతోంది. భారత్ మీద తాను ఆగ్రహంగా ఉన్నట్లు వారికి తెలుసని ఈ సందర్భంగా ట్రంప్ చేసిన ప్రకటన నరేంద్ర మోడీని మరింతగా ఇరకాటంలోకి నెట్టింది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపివేయించానని పదే పదే చెప్పిన ట్రంప్ వాణిజ్య ఒప్పందం గురించి ఇంకా పట్టుబడుతూనే ఉన్నాడు. ఒకవైపు పాకిస్తాన్, మరో వైపు నుంచి బంగ్లాదేశ్‌ను మన మీదకు ఉసిగొల్పుతున్నాడు. అమెరికా ఒక దేశాధ్యక్షుడిని పదవి నుంచి కూల్చివేయటం నికోలస్ మదురోతోనే ప్రారంభం కాలేదు. ఇదే ఆఖరిదీ కాబోదు. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు మన ముందున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనాలోని గాజా, వెస్ట్ బ్యాంక్, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనిజులా లపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్నదిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తం మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించుకొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది.

## ఫిబ్రవరి1న బడ్జెట్‌పై సందిగ్ధం

### ఆదివారంకావడంతో కొంత చర్చ త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జె సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదిం చాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండటంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక `రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించిన శ్రీనివాసగౌడ్

మహబూబ్‌నగర్ :

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా విఫలమైనదని ఆరోపించారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, రైతులకు రైతు భరోసా సహాయం మరియు రుణమాఫీ చేయకుండా ప్రజలకు బాకీ పడిరదన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ నాయకులను ఎక్కడిక్కడ నిలదీయాలన్నారు. ఈ బాకీలు ఎప్పుడూ చెల్లిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనానికి ఎత్తుగడలు

### పావులు కదుపుతున్న ట్రంప్

వాషింగ్టన్ : వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ఎంపికలపై అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం చర్చిస్తోందని వైట్‌హౌస్ మంగళవారం ప్రకటించింది. లక్ష్యాన్ని సాధించేందుకు 'మిలటరీ'ని ప్రయోగించడాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను అడ్డుకునేందుకు గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అమెరికా జాతీయ భద్రతా ప్రాధాన్యతగా ట్రంప్ భావిస్తున్నారని జాతీయ మీడియా ప్రశ్నలకు ప్రతిస్పందనగా వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునే మార్గాల గురించి ఓవల్ కార్యాలయంలో చర్చలు కొనసాగుతున్నాయని మరియు సలహాదారులు వివిధ మార్గాలపై చర్చిస్తున్నారని అమెరికా సీనియర్ అధికారి తెలిపారు. గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా నాటో నేతలు చేసిన ప్రకటనలపై ట్రంప్ భయపడటం లేదని అన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా కొనుగోలు చేయడం లేదా ఆ భూభాగంతో స్వేచ్ఛా అనుబంధ ఒప్పందం (సిఒఎఫ్‌ఎ) ఏర్పరుచుకోవడం కూడా ఉందని పేరు వెల్లడిరచేందుకు నిరాకరించిన ఒక అధికారి తెలిపారు. సిఒఎఫ్‌ఐ ఒప్పందం గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో భాగం చేయాలనే ట్రంప్ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అనంతరం గ్రీన్‌ల్యాండ్‌పై సుమారు రెండు నెలల్లో నిర్ణయం ప్రకటిస్తానని ట్రంప్ ఆదివారం వెల్లడిరచిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ శిల్పకళా వైభవానికి పుట్టిల్లు.. రామప్ప దేవాలయం



భారతీయ, ప్రాచీన కట్టడాలు, ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదు అద్వితీయ శిల్ప చాతుర్యానికి నెలవులు. యునెస్కో వారసత్వ కట్టడం గా 25 జూలై 2021న గుర్తింపు పొందిన రామప్ప ఆలయం మన దేశంలోనే ఇదివరకే ఈ గుర్తింపు పొందిన మరికొన్ని అద్భుత ఆలయాల సరసన చేరింది. ఈ రామప్ప ఆలయం కాకతీయుల శిల్ప చాతుర్యానికి పరాకాష్ట. ఇక్కడ ఉన్న ప్రతి శిల్పం ఓ సజీవ మూర్తిగానే తోస్తుంది చూపరులకి. అందుకే ఎనిమిది వందల ఏండ్ల కిందటే ఈ ఆలయాన్ని చూసిన యాత్రికుడు మార్కోపోలో దక్కని ఆలయాలనే..... నక్షత్రాల రాశులలో... ఇదో వేగుచుక్క అని రాశాడు. మిగతా దేవాలయాల్లో రామప్ప ఆలయం కేవలం భక్తి కోసమే నిర్మించింది కాదు దీని నిర్మాణం వెనుక గొప్ప కళానురక్తి ఉంది. ఇంకా చెప్పాలంటే నాటి నాట్య రైతుల్ని భావితరాల కోసం నిక్షిప్తం చేయాలనే ఆలోచనతో కట్టిన ఆలయం. కాకతీయ సేనాధిపతి జయప్ప రాసిన నృత్య రత్నావళి ఈ గుడిని నృత్య రత్నావళి అన్న గ్రంథానికి రెఫరెన్స్ గా ఉందంటున్నారు పరిశోధకులు.

### ఆలయ చరిత్ర:

ఉమ్మడి వరంగల్ జిల్లా పట్టణానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ములుగు సమీపాన ఉన్న పాలంపేట అనే గ్రామంలో అతి పురాతన రామప్ప దేవాలయం. దీనిని రామలింగేశ్వర దేవాలయం కూడా పిలుస్తారు. దీనిని కాకతీయ ప్రభు గణపతి దేవుని సైన్యాధిపతి రేచర్ల రుద్రుడు కట్టించాడు. అందువలన ఇది రుద్రప్ప ఆలయముగా ,రుద్రేశ్వర ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయమున ఒక వైపున కోటీశ్వరాలయం మరో వైపున కామేశ్వర ఆలయాలు ఉన్నాయి.కాకతీయ రాజు గణపతి దేవుడు ఈ దేవాలయంలో వేయించిన శిలాశాసనం ప్రకారం ఈ దేవాలయాన్ని రేచర్ల రుద్రయ్య కట్టించినట్లు ఆ శాసనం తెలియజేస్తుంది. రామప్ప గుడి కి ఎదురుగా ఉన్న సరస్సులో రామప్ప గుడిని నిర్మించడానికి ఉపయోగించిన రాయిని తీసి ఆ సరస్సులో వేసిన ఆ రాయి నీటిలో తేలుతుండేది. ఇది అక్కడి వింత. ఈ ఆలయంలోని రాతి స్తంభాల్ని మీ టితే సంగీత ధ్వనులు వినిపిస్తాయి. ఈ ఆలయ శిల్పాచార్యుడు రామప్ప శిల్పకళ నైపుణ్యం అద్భుతం వారణాసితం ఈ ఆలయ గర్భగుడి అంతరాలయ ద్వారాలుపై మలచబడిన శిల్ప సంపద వివిధ నాట్య రైతులను పద్ధతులను తెలియజేస్తుంది. ఆలయం ముందరి నృత్య మండపం చుట్టూ ఉన్న నల్లరాతి స్తంభాల మీద కనిపించే శిల్పం ఆలయ వేల్ప భాగంలో కల్పించే శిల్పం సూక్ష్మతి సూక్ష్మ శిల్ప నగశికతో భక్తులను మైమరిపిస్తుంది. ఈ ఆలయం మొత్తం పునాది దగ్గర నుండి పైకప్పు వరకు ఎర్ర ఇసుక రాతి నిర్మాణం.



ఈ రుద్రేశ్వర ఆలయం ముందున్న నంది మండపము రెండు వైపులా పై ఉన్న కోటేశ్వర కామేశ్వర ఆలయాలు అన్ని ఎర్ర ఇసుకరాతి నిర్మాణాలే కానీ గర్భాలయం ముందు ఉన్న ద్వార బంధము పక్కనే ఉన్న శిల్పాలు ముఖ మండపంలో ఉన్న స్తంభాలు మధ్యలో ఉన్న నృత్య వేదిక దాని మీదుగా పైకప్పులో ఉన్న చిత్ర సాకారపు పద్మ కళా శిల్పము దానికి నాలుగు వైపులా ఉన్న దూలాలు నల్ల చలవరాతి తో చెక్కినవి.

### రామప్ప చెరువు:

రేచర్ల రుద్రుడు రామప్ప ఆలయాలతో పాటు చెరువును కూడా తవ్వించాడు. ఈ చెరువు కట్ట పొడవు సుమారు 2000 అడుగులు 50 అడుగులు నీటిలోతో 35 అడుగులు రామప్ప దేవాలయం తో పాటు ఈ చెరువును కూడా రామప్ప చెరువు అని పిలుస్తారు.

కాకతీయుల కళా నైపుణ్యం: కాకతీయులు ఒకప్పుడు పశ్చిమ చాళుక్యులకు సామంతులు. అందువల్ల కర్ణాటక ఆలయ నిర్మాణ ప్రభావం వీళ్ళ పైన కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. నక్షత్రం ఆకారం లాంటి అడుగుభాగం దానిపైన ప్రధాన ఆలయంతో పాటు మరో రెండు ఆలయాలను నిర్మించడం ఇవన్నీ పశ్చిమ చాళుక్యుల నుండి వీళ్ళు తెచ్చుకున్నవి. రామప్ప ఆలయంలో అనేక ప్రత్యేకతలను చాటారు. ఆలయ పునాదిని ఇసుక మట్టితో నిర్మించారు. అందులో మొదటిది ప్రధాన ఆలయంలోని విమానాన్ని అతి తేలికైన ఇటిక రాయితో నిర్మించారు. మనం వాడుతున్న ఇటుకల బరువుతో పోలిస్తే కేవలం మూడవ వంతు బరువు తగ్గుతుంది. నీటిలోనూ తేలుతుంది. ఇక మధ్యలో ఉన్న శిల్పాలు అన్నిటిని మెత్తటి కొండనాలు వాడారు. బసాల్ట్ రాయితో నిర్మించారు. ఈ రాళ్ళను ముఖ మండపంలో రవంత ఖాళీలు కూడా లేకుండా శిల్పకళాకృతలతో తీర్చిదిద్దారు. సాధారణంగా ఒకదానికొకటి ముడి పట్టినట్టు ఉండే వరుస శిల్పాలు పేరు వేరుగా చూస్తే పెద్దగా అందంగా కనిపించవు. అక్కడ అలా కాదు ప్రతి శిల్పము దానికి ప్రతి అలంకరణ ప్రత్యేక సౌందర్యలతో మెరుస్తుంది. ఇక స్తంభాలపై చెక్కిన మోహిని నాగిని కాకతీయుల శిల్పకళా ప్రత్యేకతను తెలుపుతాయి. ఇవన్నీ కాకతీయుల శిల్ప సౌందర్య శైలిగా నిలిచిపోతాయి. 13వ శతాబ్దంలో మాలికపూర్ దండయాత్రలో శిథిలమైన ఈ ఆలయాన్ని నిజాం నవాబు మీరు ఉస్మాన్ అలీ పునరుద్ధరించాడు. తర్వాత 1931లో జన సందర్శన కోసం తలుపులు తెరిచారు.

ఈ శివాలయం ఆలయంలో ఉన్న దైవం పేరు మీదగా కాక దీనిని చెక్కిన ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా పిలవబడడం ఇక్కడ మరో విశేషం. ఈ దేవాలయంలో ప్రధాన దైవము రామలింగేశ్వరుడు విష్ణు అవతారము రాముడు మరియు శివుడు కలసి ప్రధాన దైవంగా ఉన్న దేవాలయం. ఈ ఆలయం కాకతీయుల కళా నైపుణ్యతకు, కళాభివృద్ధికి, కళాభిరుచికి కళాపోషణకు శిల్పకళ శైలికి నిదర్శనం.



ప్రపంచ వారసత్వ హోదా: కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరానికి భారతదేశం నుండి రామప్ప దేవాలయాన్ని వారసత్వ కట్టడం గా గుర్తించడం కోసం ప్రతిపాదనలు పంపింది. ఎనిమిది శతాబ్దాల నాటి ప్రాచీన కట్టడమైన రామప్పకు వారసత్వ హోదా గుర్తింపునకు యునెస్కో 2021 జులై 25న ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. తెలంగాణ వారసత్వ సంపద ను రక్షించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.

**పందిరి: శ్రీనివాసులు.**
**ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజే, (జర్నలిజం)**
**పిజిడిసిజే,( జర్నలిజం),**
**ఉస్మానియా యూనివర్సిటీ.**

# పచ్చి పాలను వాడితే మీ చర్మం, శిరోజాలకు

# ఎంతో మేలు



**చర్మ ఆరోగ్యం, జుట్టు ఆరోగ్యం మనం అందంగా కనిపించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. చర్మం, జుట్టు అందంగా, ఆరోగ్యంగా ఉండడానికి మనం అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటాం. అనేక ఖరీదైన ఉత్పత్తులను వాడుతూ ఉంటాం. కొన్ని సార్లు అ ఖరీదైన ఉత్పత్తులను వాడడం వల్ల మంచి జరగడానికి బదులుగా చర్మానికి, జుట్టుకు హాని కలుగుతుంది. వీటిని వాడడం వల్ల దుష్ప్రభావాలు కూడా ఎక్కువగా ఉంటాయి. అలాగే వీటిని అందరూ కొనలేరు. అయితే మనం సహజ సిద్దంగా కూడా చర్మాన్ని, జుట్టును అందంగా, ఆరోగ్యవంతంగా తయారు చేసుకోవచ్చు. చర్మాన్ని, జుట్టును ఆరోగ్యంగా, అందంగా చేయడంలో మనకు పచ్చి పాలు ఎంతగానో సహాయపడతాయి. పచ్చి పాలను పాశ్చరైజ్ చేయరు. కనుక వీటిలో పోషకాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఈ పాలను చర్మం, జుట్టు సంరక్షణలో ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. పచ్చి పాలను వాడడం వల్ల చర్మానికి, జుట్టుకు కలిగే ప్రయోజనాల గురించి, అలాగే ఈ పాలను ఎలా ఉపయోగించాలి.. అన్న వివరాలను సౌందర్య నిపుణులు తెలియజేస్తున్నారు.**

**విటమిన్ ఎ అధికం..**

పచ్చిపాలు సహజ క్లెన్సర్ గా పని చేస్తాయి. పచ్చిపాలు తేలికపాటి ఎక్స్‌ఫోలియేటింగ్, హైడ్రేటింగ్ ఏజెంట్ గా పనిచేస్తాయి. దీంతో చర్మం పూర్తిగా టోన్ అవుతుంది. చర్మంపై ఉండే మలినాలు కూడా తొలగిపోతాయి. చర్మంపై ఉండే పిగ్మెంటేషన్ ను తొలగించడంలో కూడా పచ్చిపాలు మనకు సహాయపడతాయి. పచ్చిపాలల్లో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. ఇది నల్లని మచ్చలను, మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలను తొలగించడంలో సహాయపడతాయి. ఫేస్ మాస్క్ రూపంలో పచ్చిపాలను ఉపయోగించడం వల్ల మచ్చలు లేని అందమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. పచ్చిపాలల్లో బయోటిన్ అధికంగా ఉంటుంది. కనుక దీనిని వాడడం వల్ల జుట్టు పొడిబారడం తగ్గుతుంది. దెబ్బతిన్న జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టు రాలడం తగ్గుతుంది. పచ్చిపాలు కండిషనర్ గా కూడా పని చేస్తాయి.

**శిరోజాలకు..**

స్ప్రే బాటిల్ లో పాలను పోసి జుట్టుపై స్ప్రే చేయడం వల్ల అందమైన, ఆరోగ్యకరమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. అయితే పాలల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టును గట్టిగా చేస్తుంది. కనుక పాలను పలుచగా చేసి ఉపయోగించడం మంచిది. పచ్చి పాలను క్రమం తప్పకుండా వాడడం వల్ల వృద్దాప్య ఛాయలు తగ్గుతాయి. ఈ పాలల్లో ఉండే విటమిన్ ఎ ముఖంపై ముడతలను, గీతలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మానికి వేసే మాస్క్ లల్లో పచ్చి పాలను కలిపి ఉపయోగించడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. చర్మ కాంతి మెరుగుపడుతుంది. పచ్చిపాలల్లో కొద్దిగా పసుపు కలిపి పేస్ట్ లాగా చేసుకోవాలి. తరువాత ఈ పేస్ట్ ను చర్మానికి రాసుకుని 3 నిమిషాల పాటు వృత్తాకార దిశలో సున్నితంగా మర్దనా చేయాలి. తరువాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మచ్చలు తొలగి చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది.

**చర్మం పొడిబారకుండా..**

2 టేబుల్ స్పూన్ల పచ్చిపాలల్లో ఒక టేబుల్ స్పూన్ తేనెవేసి బాగా కలపాలి. ఈమిశ్రమాన్ని చర్మంపై రాసి 5 నుండి 7 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం పొడిబారకుండా ఉంటుంది. అలాగే ఈ మిశ్రమాన్ని చర్మంతో పాటు జుట్టుకు కూడా ఉపయోగించుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి అరగంట పాటు అలాగే ఉంచాలి. తరువాత తేలికపాటి షాంపుతో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల జుట్టు మెరుస్తుంది. ఒక గిన్నెలో 3 టేబుల్ స్పూన్ల పచ్చిపాలు, ఒక టేబుల్ స్పూన్ పెరుగు, 2 టేబుల్ స్పూన్ల క్యారెట్ రసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసి 10 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత సున్నితంగా శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం ప్రకాశవంతంగా అవుతుంది. ఈ విధంగా పచ్చిపాలు మన చర్మానికి, జుట్టుకు ఎంతో మేలు చేస్తాయి.



# విధినిర్వహణలో అనుక్షణం



# అప్రమత్తంగా ఉండాలి

**- సింగరేణికి 'ఎస్ అండ్ పీసీ' వ్యవస్థ గుండెకాయ**
**-సంస్థ ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా నిరంత కృషి**
**-చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు**

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 07(నినాదం):**
విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ సంస్థ ఆస్తుల పరిరక్షణకు బాధ్యతయుతంగా కృషి చేయాలని సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు అన్నారు. బుధవారం అర్జీ–2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన అర్జీ–1,2,3 ఎస్ అండ్ పీసీ ఉద్యోగుల సమావేశానికి ఏరియా ఆఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ మాలోత్ రాముడుతో కలిసి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థకు ఎస్ అండ్ పీసీ గుండెకాయలాంటిదన్నారు. సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ సంస్థ ఆస్తుల పరిరక్షణకు బాధ్యతయుతంగా కృషి చేయాలని అన్నారు. సెక్యూరిటీ సిబ్బంది సరియైన డ్రెస్ కోడ్ తో సమయపాలన , క్రమశిక్షణ పాటిస్తూ, అప్రమత్తతో వ్యవహరిస్తు, సంస్థ అస్తులను పరిరక్షించాలన్నారు. విధులు నిర్వహించేటప్పుడు రిలీవర్ ఇచ్చిన చార్జీని సరిగా ఉందా లేదా చూసుకోవాలన్నారు. దొంగలు కొత్త ఎత్తుగడలతో చోరిలకు ప్రయత్నిస్తుంటారు వాటిని సమయస్పూర్తితో వ్యవహరించి చోరీలు జరగకుండా కృషి చేయాలన్నార. దొంగలు వచ్చినట్లైతే వెంటనే అలర్ట్ అయ్యి పెట్రోలింగ్ పార్టీకి, షిఫ్ట్ ఇంచార్జికి సమాచారం అందించాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగు సూచనలు చేశారు. అనంతరం ఓసీపీ–3 ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుండి క్వారీలో జరుగుతున్న పనులను సందర్శించారు. బొగ్గు ఉత్పత్తి సాధనకై ప్రవేశపెట్టిన భారీ యంత్రాల వివరాలు, వాటికి వినియోగిస్తున్న మెటీరియల్ ను, కేబుళ్ళ భధ్రతా ఏర్పాట్లను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అర్జీ–1,2,3 ఏరియాల సెక్యూరిటీ ఆఫీసర్స్ షరీఫ్ మహ్మద్, వీరారెడ్డి, శభరోద్దీన్ , సీనియర్ ఇన్ స్పెక్టర్ పోగుల స్వామి, జూనియర్ ఇన్ స్పెక్టర్స్ పిపి.రాజయ్య, అక్బర్ అలి, మూడు ఏరియాల జమేదార్లు, అధిక సంఖ్యలో సింగరేణి సెక్యూరిటీ, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ధైర్యపురి తండా లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు




**చింతపల్లి, జనవరి 7(బుధవారం) :**
మండలంలోని ధైర్యపురి తండా గ్రామపంచాయతీ లో మండల కేంద్రంలోని డాక్టర్ అలుక జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్. విద్యార్థులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్ ఎస్ స్ ప్రోగ్రాం క్యాంపు నిర్వహణ లో భాగంగా 2వ రోజు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఛైర్మన్ ప్రిన్సిపాల్ ధన్ రాజు, ప్రోగ్రాం ఆఫీసర్ కే. వాసు రామ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ భవనం, బస్టాండ్ పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, పేపర్లను సేకరించి రోడ్లు, డ్రైనేజీలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్ కుమార్, రామస్వామి, అంజయ్య లావణ్య, ఉమా శేఖర్ రెడ్డి, శివ కుమార్, రమేష్, రేవతి , వాలంటీర్లు , తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీవే


## రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ



**మిర్యాలగూడ జనవరి 7(నినాదం):**
రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీవేయని రాష్ట్ర నాయకులు నలబోధి సిద్దార్థ అన్నారు. బుధవారం పట్టణ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ 27 వార్డు కాంగ్రెస్ వార్డు ఇంచార్జ్ రేబెల్లి లోహిత్ కాంగ్రెస్ సుమారు రెండు వందల మంది రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు. . ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీన పడుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటి చేసే అభ్యర్థులకు ఇచ్చిన హామీలు ఏమైనాయని నిలదీయాలని సూచించారు.. ఏ ఒక్క హామీ అయిన పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా పూటకో మాట మారుస్తున్నారని ధ్వజమెత్తారు.. కార్యక్రమంలో మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ పట్టణ ముఖ్య నేతలు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్ కోటేశ్వర రావు,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి చీరంజీవి, ఎండి.షోయబ్,పునాటి లక్ష్మీనారాయణ, కోల రామస్వామి, కంచి సత్యనారాయణ, నల్లగంతుల నాగభూషణం, యర్రమళ్ళ దినేష్,దోనేటి సైదులు, శ్రినాద్, జీవన్, వడ్డేపల్లి శ్రీనివాస్, హరి, తరుణ్, బాచి,కూరపాటి సాంబశివ రావు, సిరసనగండ్ల ఈశ్వర్ చారి,మీసాల జగదీష్ నాంపల్లి యేసు, నరేష్పార్టీలో చేరిన వారు స్వాతి, ప్రదీప్, కృష్ణ, సతీష్,నవీన్, గణేష్,కార్ల యల్లయ్య, శ్రీను, నాగయ్య, బంగారి తదితరులు ఉన్నారు..

# పల్లె దవాఖానా ఆకస్మిక తనిఖీ

**చింతపల్లి, జనవరి 7 (నినాదం)**
మండలంలోని కుర్మేడ్ లోని పల్లె దవాఖానాతో పాటు మండల లోని వి టి. నగర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మందుల నిల్వలను,ల్యాబ్ రికార్డులను పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటించాలని,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశీకృష్ణ ,సూపర్వైజర్లు పద్మ, ఫార్మసిస్ట్ మాస రవి, ఎం ఎల్ హెచ్ పి.శోభ, ఎ ఎన్ ఎం. మార్త , సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్

## 102 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

### వరుసగా మూడో రోజూ నష్టాలే..



భారతీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 102.20 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 37.95 పాయింట్లు నష్టపోయింది. అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు, ఆటోమొబైల్, చమురు మార్కెటింగ్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడుల మూలంగా వరుసగా మూడో రోజు కూడా స్టాక్ మార్కెట్ నష్టాల బాటపట్టింది. బీఎస్ఈ 102.20 పాయింట్లు (0.12 శాతం) నష్టపోయి 84,961.14 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 37.95 పాయింట్లు (0.14 శాతం) నష్టపోయి 26,140.75 పాయింట్ల వద్ద ముగిసింది. నేటి సెషన్ లో మారుతి సుజుకి, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, హిందుస్తాన్ యునీలివర్, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్ వంటి సంస్థలు నష్టపోగా.. టైటాన్, హెచ్ సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, సన్ ఫార్మా వంటి సంస్థలు లాభాలు చవిచూశాయి.మరోవైపు బుధవారం రూపాయి విలువ స్వల్పంగా పెరిగింది. అమెరికా డాలర్ తో 31 పైసలు పెరిగి, 89.87 వద్ద ముగిసింది. ఆర్బీఐ మద్దతు, అంతర్జాతీయంగా చమురు ధరల తగ్గుదల వంటివి రూపాయి బలపడేందుకు దారితీశాయి. 90.20 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఒక దశలో 89.75 అత్యధిక స్థాయికి, ఆ తర్వాత 90.23 అత్యల్ప స్థాయికి చేరింది. చివరకు 89.87 వద్ద స్థిరపడింది.

## బంగారం తరహాలో...

### వెండికీ హాల్ మార్కింగ్ తప్పనిసరి.. యోచనలో కేంద్రం

మార్కెట్‌లో వెండికి డిమాండ్ పెరిగింది. వైట్ మెటల్ ధరలు రోజురోజుకూ భారీగా పెరుగుతున్నాయి. బంగారాన్ని మించి వెండి ధర పరుగులు పెడుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2.51 లక్షలకుపైనే పలుకుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక ఆలోచన చేసింది. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులు మోసాలబారిన పడకుండా ఉండేందుకు బంగారం తరహాలోనే వెండికి కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని యోచిస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో వెండి ఆభరణాలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి లేదు. కానీ ప్రస్తుతం ధరలు పెరుగుతుండటంతో వెండికి కూడా తప్పనిసరిగా హాల్‌మార్కింగ్ ఉండాలని పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్ పెరుగతోంది. అందుకు తగ్గట్టుగా నిబంధనలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు బీఐఎస్ డైరెక్టర్ జనరల్ సంజయ్ గార్గ్ తెలిపారు. కొత్త నిబంధనలు రూపొందించే ముందు అవసరమైన వనరులపై అంచనా వేయనున్నట్లు వివరించారు. ఆ తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.



# ఈ ఏడాది భారత వృద్ధిరేటు 7.4 శాతం..

## ఎన్ఎస్ఓ అంచనా..



2026 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 7.4 శాతం ఉండొచ్చని భారత గణాంకాల సంస్థ (నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ)) అంచనా వేసింది. 2025–26 ఆర్థిక సంవత్సరం ఈ ఏడాది మార్చి చివరినాటికి ముగియనున్న సంగతి తెలిసిందే. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అంచనాలకు మించి వృద్ధి ఉంటుందని ఎన్ఎస్ఓ తెలిపింది. గతంలో ఈ అంచనా 6.3–6.8 శాతంగా ఉండేది. అయితే, అనేక పరిణామాల నేపథ్యంలో వృద్ధి రేటు పెరుగుతుందనే విశ్వాసాన్ని ఎన్ఎస్ఓ వ్యక్తం చేసింది. అయితే, భారత ప్రభుత్వ ప్రతిపాదిత వృద్ధి రేటు మాత్రం 8.0. అంటే ప్రతిఏటా 8.0 శాతం వృద్ధి సాధించాలని ప్రభుత్వ లక్ష్యం. 2024–25 ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదైంది. ఆర్థిక వృద్ధిలో సేవా రంగానిది ప్రధాన పాత్ర. ఈ రంగంలో ఈ ఏడాది సగటున 7.3 శాతం వృద్ధి అంచనా ఉంది. అలాగే ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసెస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, డిఫెన్స్, ఇతర సేవారంగాల్లో 9.9 శాతం వృద్ధి ఉండే అవకాశం ఉంది. ఇక తయారీ, నిర్మాణ రంగాల్లోనూ నిలకడైన పెరుగుదల కనిపిస్తోంది. దాదాపు 7.0 శాతం వృద్ధి నమోదవ్వొచ్చు. మరోవైపు వ్యవసాయంలో మాత్రం వృద్ధి స్వల్పంగా అంటే.. 3.1 శాతంగా ఉండొచ్చు. ఆదాయపు పన్ను మినహాయింపు, జీఎస్టీ శ్లాబులలో మార్పులు, ఆర్బీఐ మద్దతు వంటి ప్రభుత్వ చర్యలు ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

# యువ సర్పంచ్ దూకుడు...

# అభివృద్ధి పరుగులు

**అల్లిపూర్ గ్రామం రూపు రేఖలే మార్చే ప్రయత్నం**
**- బస్టాండ్ తోనే ప్రారంభం**
**- అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయి కిరణ్**



**సుల్తానాబాద్, జనవరి 06 (నినాదం):**
అభివృద్ధిలో యువ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ దూకుడు మొదలైంది. అల్లిపూర్ గ్రామాన్ని రూపు రేఖలే మార్చే ప్రయత్నంలో స్థానిక బస్టాండుతో ప్రారంభించారు. సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ నూతన సర్పంచ్, కోదాటి సాయి కిరణ్ విద్యావం తుడు, యువకుడు కావడంతో సర్పంచిగా ఎన్ని కైన వెంటనే అభివృద్ధి పనుల పై దృష్టి సాధించారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించేం దుకు వీధుల్లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక బస్టాండు రంగులతో అభివృద్ధి పనులు మొదలు పెట్టారు. అలాగే గ్రామంలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ, నీటి, కరెంటు, వీధి దీపాల సమస్యలు తది తర అంశాలపై గ్రామస్తులతో చర్చిస్తూ పరిష్కారానికి కృషిచేస్తున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆశీస్సులతో అల్లిపూర్ గ్రామపంచాయతీని అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చే ప్రయత్నం మొదలుపెట్టాడు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపడానికి అహర్నిశ లు కృషి చేయాలని పట్టుదలతో ఉన్నాడు. అలాగే తాను పదవిలో ఉండే ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించి, రాజకీ యంగా మరింత గుర్తింపు పొందాలని భావిస్తున్నాడు.



## మున్సిపల్ ఎన్నికలపై బిఆర్ఎస్ మాటా మంతి



వికారాబాద్, జనవరి 7(నినాదం): బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్‌ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముది రాజ్ అధ్యక్షతన వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వ వార్డు ఇంద్రనగర్, గాంధీ నగర్ సంబంధం చిన బి ఆర్ యస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం విజయ్ రాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బి ఆర్ యస్ పార్టీ బలోపేతం, వార్డు కమిటీల ఎంపిక, అనుబంధ కమిటీల ఎంపిక, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయం, విజయమే లక్ష్యంగా పనిచేయాలని సం కల్పించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు విజయ్ రాజ్ ,కార్యనిర్వాహక అధ్యక్షుడు సుభాన్ రెడ్డి,జనరల్ సెక్రటరీ గాండ్ల మల్లికార్జున్, బి సి సెల్ ప్రెసిడెంట్ కిషోర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమణ, రాము నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ప్రజా సేవకులు, పేరు చెడగొట్టుకోకండి

**బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పిలుపు**




కుత్బుల్లాపూర్, జనవరి7 (నినాదం) : సమాజంలో ఆటో డ్రైవర్లు అంటేనే ఒక రకమైన చెడ్డ పేరు ఉన్నది. కానీ నా దృష్టిలో ఆటో డ్రైవర్లు అంటే ప్రజా సేవకులు అని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. బుధవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు మీద అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడ మొదటగా గుర్తుకు వచ్చేది ఆటో అని, బాధితులను ఆటోలో ఎక్కించేందుకు ప్రాధాన్యత ఇస్తామని గుర్తు చేశారు. 100 శాతం ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగపడుతూ సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. గాంజా, మర్డర్, బ్రోతల్, దొంగతనం తదితర నేరాలకు సంబంధించిన కోణంలో చూస్తే ఆటోతోనే ముడిపడి ఉన్నాయన్నారు. ప్రయాణికుడు దేవుడితో సమానమని, ప్రయాణికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మొదట ఆటో డ్రైవర్లదేనని నొక్కి చెప్పారు. ఆటోలో ప్రయాణించేందుకు ముందుకు వస్తున్న మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించకుండా మర్యాదతో వ్యవహరిస్తే బాగుంటుందని హితువు పలికారు. ఆటో డ్రైవర్లు అంటే గౌరవిస్తాం ఆ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని అందుకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాత్రి సమయాల్లో తిరిగే తోటి ఆటో డ్రైవర్ల పై సహచర ఆటో డ్రైవర్లు నిఘా పెట్టాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. అంతకుముందు ఈ సందర్భంగా జీడిమెట్ల సిఐ మల్లేశం మాట్లాడుతూ ఎవరో ఒక ఆటో డ్రైవర్ చేసిన తప్పుకు అందరినీ అదే కోణంలోనే చూడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. అలా జరగకుండా ఉండాలి అంటే నేరం చేసే వాళ్ల గురించి సమాచారాన్ని తక్షణమే ఎప్పటికప్పుడు పోలీసులకు అందించాలని కోరారు. ఆటో డ్రైవర్లు నేరాలకు పాల్పడుతున్న కారణంగానే ప్రజలు నమ్మకం పోయి ఓలా, ఉబర్ లాంటి ఆన్లైన్ సేవలను ఆశ్రయించి క్షేమంగా వెళ్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాలానగర్ సీఐ నరసింహా రాజు మాట్లాడుతూ చాలావరకు ఆటో డ్రైవర్లు అనేక సంవత్సరాల సీనియారిటీ కలిగి ఉన్న వారని కొత్తగా ఆటోలు నడపడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్ల కారణంగా జరుగుతున్న నేరాలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆటో డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంబంధించి

## వృద్ధులను అనాధలను ఆదుకుంటేనే జీవితానికి సార్ధకత

**గ్రేస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ**

**మదర్ థెరిసా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్**





జవహర్‌నగర్, జనవరి7 (నినాదం): వృద్ధులను అనాధలను అభాగ్యులను ఆదుకుంటేనే జీవితానికి ఒక సార్ధకత చేకూరుతుందని జవహర్ నగర్ మదర్ తెరిసా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ తెలిపారు. బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ మదర్ తెరిసా కాలనీలో కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో 50 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పేద మహిళలకు, వృద్ధులకు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంలోనే ఆనందం దాగి ఉందని వారికి నిత్యావసర సరుకులు దుస్తులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి నూతన సంవత్సరంలో లెప్రసీ, వ్యాధిగ్రస్తులకు వృద్ధులకు వితంతువులను గుర్తించి ప్రతి సంవత్సరం గ్రేస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని వారిని ఆదుకుంటున్న గ్రేస్ సొసైటీ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీషన్, ఎం జూకోబ్ ,కోఆర్డినేటర్ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం రమేష్, వైస్ ప్రెసిడెంట్ కే. అనసూయ, బస్తీ దవఖాన డాక్టర్ రిషిక, డాక్టర్ డియాస్ ,సామాజిక సేవకురాలు మామిడి మంజుల, ఎం రవి, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ సేవలను వినియోగించుకోండి




రాజేంద్రనగర్ జనవరి7 (నినాదం) : తపాలా కార్యాలయాలలో కూడా జీవిత బీమా ఇన్సూరెన్స్ ల సేవలను వినియోగించుకోవాలని హైదరాబాద్ సిటీ డివిజన్ ఎస్ పి ఓ ఎస్ సుధాకర్ రెడ్డి ఏవో నారాయణ, ఎస్ పి ఎం శ్రీనివాస్, ఎంఓ నాగు తపాలా కార్యాలయంలో ఉన్న ఇన్సూరెన్స్ ల గురించి క్షుణ్ణంగా వివరించారు. బుధవారం జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్ పరిధిలోని జన్వాడ గ్రామంలో సిబిఐటి పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో డీసీడీపీ డాక్ కమ్యూనికేషన్ అండ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల్లోకి పోస్ట్ ఆఫీస్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు. పోస్ట్ ఆఫీస్ లో కలిగిన సేవలను మరింత అవగాహన కల్పించేందుకు సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే ఇన్సూరెన్స్ పథకాలను ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జన్వాడ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కరణ్, నరసింహ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి : నెమలి అనిల్ కుమార్



కాప్రా, జనవరి7 (నినాదం) : నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ లోని పలు సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు కాలనీల నుండి వచ్చిన ప్రజానీకంతో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది .

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నాయకులు కిషోర్ రెడ్డి





కుత్బుల్లాపూర్, జనవరి 7 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 293,294 డివిజన్ లో ఉన్న లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగనూరి కిషోర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున సీఎం సహాయ నిధి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్ల రూపాయలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలు సంక్షమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ కావలి గణేష్, ఆకుల ప్రేమ్ కుమార్, రచ్చ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తటాకం వెంకటేష్ శర్మకి శుభాకంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు



కాప్రా, జనవరి7 (నినాదం) : కీసరగుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తటాకం వెంకటేష్ శర్మ కి శుభాకంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నారాయణ శర్మ, రమేష్ గుప్తా, బడేటి చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన తటాకం వెంకటేష్ శర్మ



కీసర, జనవరి 7, (నినాదం) : కీసరగుట్టలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన తటాకం వెంకటేష్ శర్మకి శాలువాతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కీసరగుట్ట ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డును ఏర్పాటు చేయండి

**జనవరి 10వ తేదీన చలో సూర్యాపేట.**

**వికలాంగుల కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ చారి,**

**బాలాజీ నగర్ లో గోడపత్రిక ఆవిష్కరణ**



జవహర్ నగర్, జనవరి 7 (నినాదం): తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలని దీని కొరకై జనవరి 10వ తేదీన చలో సూర్యాపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిహెచ్ఎంసి జవహర్ నగర్ వికలాంగుల కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ చారి, పెర్క సునీతలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ గోడపత్రికను ఐలపు పద్మ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇఫ్టు కన్వీనర్ షేక్షవలి హాజరై మాట్లాడుతూ, ఉద్యమకారుల న్యాయమైన ప్రజాస్వామ్యబద్ధమైన డిమాండ్ల సాధన కొరకు జరుగుతున్న చలో సూర్యాపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కవులు కళాకారులు విద్యార్థులు మహిళల తోబాటు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు ఆశయాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రస్తుత పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుందని అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు ఆత్మగౌరవం కోసం 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఆ కుటుంబాలు నేడు స్వరాష్ట్రంలో ఎలాంటి ఆధారాలు లేకుండా నిస్సహస్థితిలో ఉన్నారని వారి త్యాగాలతో అందలమెక్కిన వారు పదవులు అధికారం దక్కించుకున్నారని, కానీ త్యాగాలు చేసిన వేలాది ఉద్యమకారులకు నేటికీ ఆర్థికంగా మానసికంగా కనీసం నిలువ నీడ లేదని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, 250 గజాల ఇంటి స్థలం, నెలకు 30,000 వేల గౌరవ వేతనం, అమరవీరుల కుటుంబాలకు 10 లక్షల నగదు అందులో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్ గా ఉద్యమ సంఘాల చే ఎన్నుకోబడిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ సంక్షమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వంపై వత్తిడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సయ్యద్, మైసయ్య, మధు, శాంతమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసే సంఘం టీఎస్‌యూటీఎఫ్



వికారాబాద్, జనవరి7(నినాదం): ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఘనత టీ ఎస్ యూ టీ ఎఫ్ సంఘానికి దక్కుతోందని సంఘ నాయకులు అన్నారు. బుధవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలో సంఘానికి సంబంధించిన క్యాలెండరు, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం సాధించిన విజయ ఘాదలను ఎకరపెట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందని, రాష్ట్రంలో ని ఉపాధ్యాయుల హక్కులు కాపాడ టంలో అగ్రభాగనా ఉంటుందని అన్నారు. ఈ సంఘం అధ్యయనం, ఆద్యపనం, సామజిక స్పృహ అనే లక్ష్యలతో పని చేస్తుందని అన్నారు. అదేవిధంగా పాఠశాల, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి అబ్దుల్ రహమాన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, సూపరింటెండెంట్ అజయ్ కుమార్, సంఘం మండల అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్, జిల్లా కౌన్సెలర్ వెంకటయ్య, జిల్లా నాయకులు శశిధర్, బుచ్చిరెడ్డి, మండల నాయకులు వెంకటయ్య, ఎస్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ అశోక్, బాలు ప్రిన్స్, విజయ్ కుమార్, ఉపాధ్యాయులు శివ కుమార్, కవిత, భవాని, వీరమణి, సంతోష, విజయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటికే.. తాజా కూరగాయలు పండ్లు ఫలాలు

**శ్రీ లక్ష్మ నరసింహ కాలనీలో వారాంతపు సంత**

**కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ చారి**



జవహర్‌నగర్, జనవరి7 (నినాదం): ప్రజల ముంగిటికే తాజా కూరగాయలు ఆకుకూరలు పండ్లు ఫలాలు లభిస్తాయని శ్రీ లక్ష్మనరసింహ స్వామి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్సి శ్రీకాంత్ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం వారాంతపు కూరగాయల సంతను శ్రీ లక్ష్మనరసింహ స్వామి కాలనీలో శ్రీకాంత్ చారి అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాలనీ వాసులతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తాజా కూరగాయల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బంది లేకుండా అందరికీ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ మార్కెట్ను కాలనీలోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీ ప్రజలకు నిత్యం అవసరమయ్యే తాజా కూరగాయలను నేరుగా మన ప్రాంతంలోనే అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. నాణ్యమైన కూరగాయలను సరసమైన ధరలకే అందించాలనే సంకల్పంతో ఈ మార్కెట్ను ఏర్పాటు చేశామని ప్రతి వారం జరిగే ఈ సంతను, లక్ష్మ నరసింహ కాలనీ ప్రజలతోపాటు చుట్టుపక్కల కాలనీ ప్రజలే కాకుండా జవహర్ నగర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, కాలనీవాసులు, ముఖ్యులు, నాయకులు మూకర రవి, రంగుల హరికృష్ణ, ఎం. లక్ష్మనారాయణ, రంగుల శంకర్, జి. నరేష్, కోటగిరి సంతోష్ కుమార్, నగేష్, సుజాత, జ్యోతి, తదితరులు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితోనే మల్కాజిగిరి అభివృద్ధి

**ఆర్‌యుబి నిర్మాణం ఎమ్మెల్యే చొరవతోనే**

**ఎంపీ మల్కాజిగిరిలో చేసింది ఏమిటి**


**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. బీఆర్ఎస్ నాయకులు**



అల్వాల్, జనవరి6 (నినాదం): మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలలో దశాబ్దాల కాలంగా పరిష్కృతంగా ఉన్న ఆర్ యు బి, ఆర్ఓబి తదితర రైల్వే సమస్యలను పరిష్కరించిన ఘనత మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దక్కుతుందని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ బిఆర్ఎస్ నాయకులు. మాజీ ఎమ్మెల్యే కనుక రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ యు బి పనుల కోసం రైల్వే అధికారులతో నిరంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్ఓసీలు ఇప్పించటం, తరచుగా అధికారులతో మమేకమై ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆర్ యు బి. ఆర్ ఓబి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారని తెలిపారు. అంతకుముందు సంబంధించిన రైల్వే ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకొని వెళ్లారని. సమస్య పై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చర్చించారని అందుకే ఈ పనులు ఇప్పుడు ప్రారంభం అవుతున్నాయని ఈ క్రెడిట్ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దే నాని వారు స్పష్టం చేశారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అసలు మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పనిచేస్తున్నారా అసలు ఏనాడైనా పర్యటించారా. మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గ వదిలివేసి. మిగతా నియోజకవర్గం లోని మండలం గ్రామాలలో ఆయన తిరుగుతున్నారని విమర్శించారు. మల్కాజ్గిరి లోని రైల్వే ప్రాజెక్టులు ఎన్ని సాంక్షన్ చేయించారు చేయించడానికి స్టేట్ గవర్నమెంట్ నుంచి ఎన్ ఓ సి ఏమైనా తెప్పించారా అని ప్రశ్నించారు. ఎంపీ అయినా ఈటెల రాజేందర్ తన లోకసభ నియోజకవర్గం మొత్తము ఎన్ని నిధులురాబట్టగలిగారని, కేవలం మల్కాజ్గిరి నియోజకవర్గమునకు ఎన్ని నిధులు సమకూర్చారని ప్రశ్నించారు. తన నియోజకవర్గంలోనే ఉన్న బోయిన్పల్లి నుండి మేడ్చల్ వరకు వెళ్లే ఫ్లై ఓవర్ ఆర్ యు బి ని ఎందుకు పూర్తి చేయలేదని, ఉప్పల్ నుండి నారపల్లి వరకు ఫ్లై ఓవర్ ఇంతవరకు పూర్తి కాలేదని, మల్కాజ్గిరి లోకసభ నియోజకవర్గము నకు ఎన్ని రైల్వే ప్రాజెక్టులు తెచ్చారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే చిత్త శుద్ధితో మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అలాంటి వారిని నా నా మాటలు అన్నారని, వారికి తగదు అని హెచ్చరించారు. ఏదైనా అభివృద్ధికి ఎంపీ , ఎమ్మెల్యే కలిసి అభివృద్ధి బాటలో పాలు పంచుకోవాలి అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్ శోభన్ బాబు, ఢిల్లీ పరమేష్, పవన్, యాదగిరి గౌడ్ ,మోసిన్, ప్రేమ్ కుమార్, సాజిద్, అరుణ్, శరన్ గిరి, రేవంత్ రెడ్డి, సులోచన, సరిత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి దళిత, బహుజన బిడ్డల భూముల పై సర్కారు నిరంకుశత్వం

**బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**





కీసర, నాగారం డివిజన్, జనవరి 7, (నినాదం) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో పేద వర్గాల భూములపై కాంగ్రెస్ సర్కారు కన్ను పడి ఆయా భూములను గుంజుకునే కుట్ర బుద్ధి తో ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి, నాగారం డివిజన్ రాంపల్లి గ్రామంలోని 388 సర్వే నెంబర్ లోని 150 కుటుంబాలు 70 సంవత్సరాలుగా పంటలు పండించి జీవనోపాధి పొందుతున్న భూములను గుంజుకుని సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పెట్టే చర్యలను ఖండిస్తూ అక్కడ నిరసన వ్యక్తం చేస్తున్న దళిత, బీసీ వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడడం జరిగింది. బాధితులతో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి ఫోన్లో మాట్లాడించి భరోసానివ్వడము స్థానిక ఎమ్మార్వో కి ఈ చర్యలను మానుకొని పై అధికారులకు సరైన రిపోర్టు అందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా ఈ వర్గాల ప్రజలు ఆరుతడి పంటలు, వారి ద్వారా జీవనోపాధి పొందుతున్న అంశం అక్షర సత్యం, ప్రభుత్వం జనావాసాలకు దూరంగా ప్రభుత్వ భూములు లభ్యత ఉన్నటువంటి ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన సివరెజ్ ట్రీట్మెంట్ ప్లాంటును చుట్టూ ఇల్లులు నిర్మించుకున్న ప్రాంతంలో ఏర్పాటు చేయడం మతి లేని చర్య, ప్రభుత్వ రికార్డుల్లో నమోదయి శిష్యులు కూడా చెల్లించిన భూములకు ఇటీవల కాలంలో కొత్త చట్టాల పేరుతో వారికి భూముల్లో రికార్డులు నమోదు చేయకుండా కొత్త పాస్ బుక్కులు ఇవ్వకుండా ఈ భూములులను కాజేసే ప్రయత్నాలను ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఇటువంటి దుర్మార్గపు చర్యలను బిజెపి పార్టీ ఖండిస్తుంది, బాధితుల పక్షన అండగా ఉండి పోరాటం చేస్తామని తెలిపారు.

# పారమిత పాఠశాల విద్యార్థులకు అరుదైన గౌరవం

## విద్యార్థులను అభినందించిన జిల్లా పాలనాధికారి

**కరీంనగర్, జనవరి 7(నినాదం)**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎద్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ) బోర్డు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే "ఆర్యభట్ట గణిత ఛాలెంజ్" పోటీలలో 2025-26 విద్యా సంవత్సరంలో భారతదేశ వ్యాప్తంగా 5 లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రతీ రీజియన్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 100 మంది విద్యార్థులను ఎంపిక చేయగా , విజయవాడ రీజియన్ స్థాయిలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ముగ్గురు 10వ తరగతి విద్యార్థులు సి.హెచ్ వెంకట మోక్షిత్, సీ.హెచ్ శ్రీశాంత్, కె. అగస్త్య విశ్రుత్ లు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన మొదటి 100 మంది విద్యార్థుల జాబితాలో స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు . పాఠశాలకు సి.బి.ఎస్.ఇ బోర్డు నుండి ఇలాంటి



గౌరవం దక్కడం మూడవ సారి కావడం విశేషం. కరీంనగర్ జిల్లా నుండి ఎంపికైన నలుగురు విద్యార్థులలో ముగ్గురు పారమిత విద్యార్థులు ఉండటం గమనార్హం. బుధవారం రోజున కలెక్టరేట్ కార్యాలయం లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ ఘనత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యా యులను, పాఠశాల సిబ్బందిని, జిల్లా పాలానధికారి పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘనత దక్కడం ఎంతో గర్వ కారణమని పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు తెలిపారు. పాఠశాలకు ఇలాంటి గౌరవం లభించడం పట్ల డైరెక్టర్స్ రశ్మిత, అనుకర్ రావు, ప్రసూన, వినోదరావు, వి.యు.యం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాద్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్ ఇ.సంపత్, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ కళాశాల మైదానాన్ని కాపాడండి

**కబ్జా స్థానాలను విడిపించి సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయండి..**

**కేంద్రమంత్రి బండి సంజయ్‌కు సామాజిక కార్యకర్త వినతి..**

**జమ్మికుంట, జనవరి 7 (నినాదం)**

జమ్మికుంట పట్టణ నడిబొడ్డున కేంద్ర బిందువుగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంకి కేంద్ర నిధులు 6 కోట్లు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణం కొరకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి కళాశాల మైదానాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని వినతి పత్రం అందించినట్లు సాయిరాం తెలిపారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ, కళాశాల మైదానాన్ని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేశారని వెంటనే కబ్జా స్థలాలను గుర్తించి ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేసి ఆ స్థలాలను ప్రభుత్వ కళాశాలకు



అప్పగించిన తర్వాత మాత్రమే ఈ ట్రాక్ నిర్మించాలి అని గట్టు సాయిరాం కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. గతంలో కబ్జా స్థలాల గురించి అనేక ఉద్యమాలు చేశామని ఎన్నో అక్రమ కేసులో మాపై పెట్టినప్పటికీ భయపడ కుండా లాటి దెబ్బలు తిని పోరాటాలు చేశామని అయినప్పటికీ ఫలితం లేదని ఆయన తెలిపారు. పట్టణ నడిబొడ్డునఉన్న కళాశాల మైదానంలో ఆడపడుచులు బతుకమ్మ పండుగ చేసుకోవడానికి అలాగే చిన్న పిల్లలు ఆటలు ఆడుకోవడానికి వాకర్స్ కి ఉపయోగ పడుతుందని ట్రాక్ విషయంలో జమ్మికుంట ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరికి సౌకర్యంగా ఉండే విధంగా ఉంటేనే ఈ ట్రాక్ నిర్మాణం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త గణపతి రెడ్డి , సందీప్, నవీన్ , నిరూప్, అనిల్, అఖిరానందన్ , శ్రీకాంత్, సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తీగల వంతెనపై విచారణ చేపట్టాలి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా**

**రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**

**కరీంనగర్, జనవరి 7(నినాదం)**



రిపబ్లికన్ రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమ్మేశానికి జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్ అధ్యక్షత వహించగా. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ పై, తీగల వంతెన నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.కోట్ల రూపాల ప్రజాధనాన్ని వృథా చేశారని. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులు ఎక్కడ కనిపించడం లేదని కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో భారీ కుంభకోణం జరిగిందని. అవినీతి జరిగిందని ఆరోపించారు.తీగల వంతెన పనుల్లో భారీ అంచనా వేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకొని పంచుకున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కరీంనగర్ స్మాల్ సిటీ, తీగల వంతెనపైన విచారణ చేపట్టి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి. క్రిమినల్ కేసులో నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. అవినీతి కి పాల్పడిన ప్రజా ప్రతినిధులను వెంటనే అరెస్టు చేయాలని,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. లేకుంటే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలతో స్మార్ట్ సిటీ పై.తీగలు వంతెన నిర్మాణంపై మేమే విచారణ కమిటీ వేస్తామని ఆ విచారణ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని అన్నారు. భారీ కుంభకోణం జరిగిందని వెంటనే విచారణ చేపట్టి స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్స్ పై తీగల వంతెన కాంట్రాక్టర్స్ పై కేసు నమోదు చేసి జైలుకు పంపి విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్.రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురు శ్రీనివాస్. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మోగురం మిరియా. మహిళా నాయకురాలు జరజంబుల లలిత. కొమురయ్య ముదిరాజ్ ముత్యం అశోక్ రెడ్డి. లింగయ్య వినోద్ కుమార్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# యుజిడి పనులు ప్రారంభించిన సుడా చైర్మన్

**కాలనీలలో మొదట డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడమే లక్ష్యంగా పని చేస్తున్నాం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, జనవరి 7(నినాదం)**

శాతవాహన యూనివర్సిటీ ఎదురు గల శ్రీరాంనగర్ కాలనీలో 15 లక్షలతో నిర్మించబోయే యుజిడి నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో అసలే డ్రైనేజీ వ్యవస్థ లేక దోమలు మరియు దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అటువంటి కాలనీలకు ప్రాధాన్యతనిచ్చి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.డ్రైనేజీ నిర్మాణం అనంతరం రోడ్లు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోనాల శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వరాల నర్సింగం, అస్తపురం రమేష్,ఆస్తపురం తిరుమల, మల్లిఖార్జున్,ఊరడి లత,మాధవ రావు,నవీన్ రావు, రవీందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు బరిలో తంగేళ్ల కృష్ణమోహన్

**ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా**

**నాయకుడిగా కాదు సేవకుడిగా సేవ చేస్తా**

**బీసీ బిడ్డ తంగేళ్ల కృష్ణమోహన్**

**జమ్మికుంట, జనవరి 7 (నినాదం)**

త్వరలో జమ్మికుంట మున్సిపాలిటీకి జరగబోయే ఎన్నికల్లో 12వ వార్డు నుండి బరిలో బీసీ బిడ్డ మాజీ వార్డు సభ్యురాలు తంగేళ్ల లక్ష్మీకాంతమ్మ కుమారుడు కృష్ణమోహన్ బరిలో ఉంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి రావడం తన తల్లి లక్ష్మీకాంతమ్మ హ్యాట్రిక్ వార్డు సభ్యురాలుగా ప్రజలకు విశిష్ట సేవలు అందించిందని ఈ సందర్భంగా తెలిపారు. అమ్మ ఆశీర్వాదం ప్రజల సపోర్టుతో 12వ వార్డు నుండి బరిలో ఉంటున్నానని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని తెలిపారు. రాజకీయాలకు కులమతాలకు అతీతంగా



వార్డు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని ఒక్క అవకాశం ఇచ్చి వార్డు ప్రజలు గెలిపిస్తే వారికి అండగా నిలిచి అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఆర్భాటాలకు పోకుండా ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతానని ప్రజల దీవెనలతో గెలిచి నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తానని ఆయన అన్నారు. వార్డు ప్రజలు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. స్థానికంగా పుట్టి పెరిగిన నేను స్థానిక సమస్యలపై అవగాహన ఉందని ఇక్కడే ఉండి మీ బిడ్డగా మీకు అండగా ఉంటానని తెలిపారు.

## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి కేటీఆర్

# బహిరంగా క్షమాపణ చెప్పాలి

**కేటీఆర్..సిరిసిల్ల మానేరు ఒడ్డుకు నిన్నే ఉరితీయాలి**

**అహం, బలుపు తగ్గించుకొని మాట్లాడు**

**నేరెళ్ల దళితులను ఇసుక లారీ తో గుద్ది చంపించావు**

**కేటీఆర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**



**కరీంనగర్, జనవరి 7(నినాదం)**

రాహుల్ గాంధీని,సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. ఉరితీయాల్సింది రాహుల్ గాంధీని కాదని, మానేరు ఇసుకను పందికొక్కులా తిని వేలకోట్లు సంపాదించిన కేటీఆర్ నే మానేరు నది ఒడ్డుకు ఉరితీయాలని నరేందర్ రెడ్డి అన్నారు. నేరెళ్ల దళిత బిడ్డలను కేటీఆర్ ఇసుక లారీలతో గుద్దించారని, తెలంగాణ సంపదను చెరపట్టారని అందుకే కేటీఆర్ నే ఉరితీయాలని ఆయన అన్నారు..రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని, విమర్శించే స్థాయి కేటీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన జరుగుతుంటే చూసి ఓర్వలేక కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు కేటీఆర్, కెసిఆర్ కుటుంబ బండారాన్ని,వేలకోట్ల అవినీతి సామ్రాజ్యాన్ని ఆ ఇంటి ఆడబిడ్డ కల్వకుంట్ల కవితనే బయట పెడుతోందని నరేందర్ రెడ్డి అన్నారు.కల్వకుంట్ల కవిత ఆరోపణలకు సమాధానం చెప్పకుండా కేటీఆర్ మతితప్పి మాట్లాడుతున్నారని అన్నారు.పదేళ్ల పాలనలో ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇల్లు ఇవ్వలేదని, హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేయలేదని,అలాంటి కేటీఆర్ తమను విమర్శిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు దగ్గర పెట్టుకోకపోతే కేటీఆర్ కు గుణపాఠం చెప్తామని,ఎక్కడ దొరికితే అక్కడ ఉరికిచ్చి కొడతామని, కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బల రుచి చూడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రజలు కేసీఆర్ ను గెలిపిస్తే, జీతం తీసుకుని ఫామ్ హౌస్ లో పడుకుంటు న్నారని, అందుకేనా జనం గెలిపించింది అని ఏద్దేవా చేశారు. అసలు కేకే మహేందర్ రెడ్డి సీటును సిరిసిల్లలో కేటీఆర్ లాక్కొని అత్తెసరు మెజారిటీతో తొలిసారి ఎమ్మెల్యే అయ్యాడని, అలాంటి కేటీఆర్ కు రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు. ఇంకోసారి ఇలాగే మాట్లాడితే కేటీఆర్ కు తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు హెచ్చరించారు.

# వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో ఇవ్వాలి

**డిప్యూటీ డి యం& హెచ్ ఒ డాక్టర్ చందు**

**జమ్మికుంట, జనవరి 7 (నినాదం)**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట -2 ఆరోగ్య ఉప కేంద్రంలో జరుగుచున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని హుజురాబాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించినారు. పుట్టిన బిడ్డ నుండి పదహారు సంవత్సరాల బాల బాలికలకు వ్యాధి నిరోధక టీకాలు కాల మాన ప్రకారంగా విధిగా వివిధ రకాల వ్యాధులు రాకుండా పిల్లలకు తప్పు కుండా టీకాలు వేహించాలని తల్లులకు సూచించారు. అదేవిధంగా ఐదు రకాల కీ మెస్సేజస్ గురించి అవగాహన కల్పించినారు. చలి తీవ్రతల పట్ల చిన్న పిల్లలలో దగ్గు జలుబు మరియు శ్వాస కోశ జబ్బులు వచ్చే ప్రమాద ముంది కాబ్బటి జాగ్రత్తగా ఉండాలన్నారు. వైద్య సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చినారు. అసంక్రామిత వ్యాధులు రక్తపోటు, మధుమేహం వ్యాధి గ్రాస్తులను గుర్తించి, వారికి ఆహార అలవాట్ల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ మందులనే వాడేటట్లు చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ మహోన్నత పటేల్, ఆరోగ్య విద్యా బోధకులు మోహన్ రెడ్డి, మంజుల, రజిత ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా బుర్ర శ్రీనివాస్ గౌడ్

**జమ్మికుంట, జనవరి 7 (నినాదం)**



మండలం లోని తనుగుల సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ గా బుర్ర శ్రీనివాస్ గౌడ్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు బుధవారం తనుగుల, గండ్రపల్లి, శంబునిపల్లి గ్రామాల కు చెందిన కమిటీ సభ్యులు సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద సమావేశమైన కమిటీ సభ్యులంతా మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్ గా తనుగుల కు చెందిన బుర్ర శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గా బత్తుల పాండు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జాతర కమిటీ సభ్యులు, మూడు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

**కరీంనగర్, జనవరి 7(నినాదం)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌకు లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ టిపిసిసి, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడడం సంతోషదాయకమనీ, సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలుగా పార్టీ పగ్గాలు చేపట్టి



పార్టీ పటిష్టత కోసం ఎంతగానో కృషి చేసినారని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ఎండగట్టి, ప్రజలకు చేరువైనారని, మానకొండూరు శాసనసభ్యులుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రజా పాలన ఫలాలను ప్రజలకు చేరవేస్తున్నారని, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియామకమైన సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, బానోతు శ్రావన్ నాయక్, అహమ్మద్ అలీ, వెన్నం రజిత రెడ్డి, మూల రవీందర్ రెడ్డి, కుర్ర పోచయ్య, నిహాల్, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రహమాన్, పంజాల కృపాసాగర్, సలీముద్దీన్,కుంభాల రాజకుమార్, దన్ను సింగ్, కొమ్రుద్దీన్, అమీర్, స్వప్న శ్రీ, గోపు మల్లారెడ్డి, యనమల మంజుల, దీకొండ శేఖర్, జీడి రమేష్, తోట ఆంజనేయులు, బత్తుల రాజ్ కుమార్, ఇమామ్, అబ్దుల్ బారి, పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, హైమద్, మమత, గాలి అనిల్ కుమార్, దుబాసి కుమార్, తంగేళ్ల కిరణ్ కుమార్, బషీరుద్దీన్, సుదర్శన్, లక్ష్మణ్, కనకం విద్యాసాగర్, హస్తపురం తిరుపతి, బోయిని కృష్ణబాబు, తప్పట్లా అంజయ్య, మీసాల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందకుంటలో ఉద్యమకారుల రిలే నిరాహార దీక్ష

**జమ్మికుంట, జనవరి 7 (నినాదం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమ కారుల విషయం లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ఉద్యమకారులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ ,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వడం తో పాటు 250 గజాల స్థలం, తెలంగాణ ఉద్యమ కారుల బోర్డు ఏర్పాటు చేసి పది వేల కోట్ల నిధులు కేటాయించాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోకవడం వల్లే కే సి ఆర్ అధికారం కోల్పోయారని రేవంత్ రెడ్డి తిరిగి అధికారం లోకి రావాలంటే తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు వివిధ గ్రామాల సర్పంచ్లు రిలే దీక్షలో పాల్గొన్నారు.



## వసతి గృహ విద్యార్థులకు సంక్రాంతి పిండి వంటలు పంపిణీ

**ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి**

**కరీంనగర్, జనవరి 7(నినాదం)**

సొంత ఊరికి వెళ్లలేక, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పండుగ తీపిని అందించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెధిర గ్రామంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో సుమారు 100 మంది విద్యార్థులకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి పిండి వంటలను పంపిణీ చేశారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన సకినాలు, గారెలను ఆయన స్వయంగా అందజేశారు. విద్యార్థులు పండుగ పూట ఇంటి జ్ఞాపకాలను మిస్ అవ్వకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రశాంత్ భవన్ అనాథ ఆశ్రమంలో అనాథ పిల్లలకు పిండి వంటలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజన్ కుమార్, కార్యదర్శి మల్లికార్జున్, సంక్షేమ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, వసతి గృహ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం

**వీధిన పడిన నిరుపేద కుటుంబం**

**స్పందించిన సర్పంచ్ ఆదుకున్న రెవెన్యూ అధికారులు**

**జమ్మికుంట, జనవరి 7 (నినాదం)**

రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన పూరిగుడిస దగ్ధం కావడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు ఆ అభాగ్యులు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన రత్న నరసయ్య లక్ష్మీ దంపతులు వికలాంగుడైన తన కుమారుడితో కలిసి పూరి గుడిసె వేసుకొని నివసిస్తున్నారు. దినసరి పనిలో భాగంగా భార్యాభర్తలిద్దరూ బయటికి వెళ్లారు. ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం కావడంతో ఇంటిలో ఉన్న సామాగ్రి కాలిపోవడంతో పాటు దాదాపు 50 వేల రూపాయల ఆస్తి నష్టం కలిగినట్టు బాధితులు విలపించారు. సొంత ఇల్లు లేక పూరి గుడిసెలో నివాసం ఉంటున్న కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి చేయూతన అందించాలని సర్పంచ్ కొండా అర్జున్ కోరారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ జిపిఓ శ్రవణ్ సంఘటన స్థలానికి వివరాలు నమోదు చేసుకున్నారు. కాగా ఘటన జరిగిన వెంటనే వావిలాల సర్పంచ్ కొండ అర్జున్ స్పందించి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి తక్షణ సహాయం కింద 25 కేజీల బియ్యాన్ని వారికి స్థానిక రేషన్ డీలర్ ద్వారా అందించారు. ఈ విషయంపై తహసిల్దార్ మాట్లాడుతూ విచారణ జరిపి బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎన్నికల హామీ నెరవేర్చుకున్న వార్డ్ మెంబర్

**బుగ్గారం, జనవరి7 (నినాదం):**



బుగ్గారం మండల కేంద్రానికి చెందిన 12వ వార్డు అభ్యర్థి జక్కుల లింగన్న ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆయనని వార్డ్ మెంబెర్ గా గెలిపిస్తే నూతన బస్టాండ్ నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం కంటే ముందే నిర్మాణం చేపడతానని తెలిపిన 12 వ వార్డ్ అభ్యర్థి జక్కుల లింగన్న బుధవారం నాడు బస్టాండ్ నిర్మాణం కొరకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభం చేశారు. దీంతో వార్డు ప్రజలు జక్కుల లింగన్న ను ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని పలువురు అభినందించి ప్రశంసించారు.



## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా జోగినిపెల్లి సుచెందర్ ఏకగ్రీవ ఎన్నిక

**బుగ్గారం, జనవరి7 (నినాదం):**

బుగ్గారం మండలం కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ పడమటి వాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా బుధవారం నాడు జోగిని పెల్లి సుచందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య సూచనల మేరకు రాష్ట్ర కార్యదర్శి జక్కుల లింగారెడ్డి ఆధ్వర్యంలో జోగిని పెల్లి సుచేంధర్ అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శి గా బొడ్డు సరమ క్యాషియర్గా బొడ్డు రవి ఉపాధ్యక్షులు గంజి పరంధం గౌరవ అధ్యక్షులు సాన నారాయణ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జోగినిపల్లి సుచందర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేస్తానని, బీసీలలో ఉన్న మున్నూరు కాపులకు ఎంత అన్యాయం జరుగుతుందో అందరికీ తెలిసిందే జరుగుతున్న అన్యాయాలపైన ప్రశ్నిస్తానని సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జక్కుల లక్ష్మణ్ బక్క శెట్టి రామన్న తాడేప లింగన్న జక్కుల సత్తన్న తదితరులు ఉన్నారు

# జీవో నెంబర్ 252 సవరించాలి

## తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి టియుడబ్ల్యూజే హెచ్ 143 వినతి



**మహబూబాబాద్ , జనవరి 7, (నినాదం):** జర్నలిస్టుల గుర్తింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 252 ను అశాస్త్రీయంగా తీసుకురావడంతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టియు డబ్ల్యూజే హెచ్-143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో కన్వీనర్ గాడిపెల్లి శేఖర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి కి బుధవారం వినతి పత్రం సమర్పించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవ త్సరం జర్నలిస్టులకు రెండు రకాల కార్డులు మంజూరు చేయడం సరైంది కాదన్నారు.రిపోర్టర్ అక్రిడేషన్ కార్డులు,డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు ఇవ్వాలని జీవో నెంబర్ 252 తీసుకోవచ్చారు.సవరించి పాత పద్ధతిలో కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హను మండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్,ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్,సహాయ కార్యదర్శి రాజకుమార్,గుంటి శ్రీధర్,సీనియర్ జర్నలిస్టులు చందర్,అంబాల కుమార్,వెంకటేశ్వర్లు,యాకయ్య, యం డి జాకీర్ హుస్సేన్,ఆలీం పాషా, పసునూరి యాకయ్య,నవీన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ...



**మహాముత్తారం, జనవరి 07(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్టీయూ మహాముత్తారం శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2026నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహశీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీఓ నిశాంత్, ఎంఈఓ మందల రవీందర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు భూక్య రవి నాయక్ ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్టియు సంఘం పనిచేస్తుందని ఉపాధ్యాయులకు త్వరలోనే పెండింగ్ డీఏలు పిఆర్సి అందేలా సంఘం ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తుందని పేర్కొన్నారు రాష్ట్రంలోని అతిపెద్ద సంఘంగా పేరు ప్రఖ్యాతి గడించిన పిఆర్టీయూ సంఘం ఎల్లవేళలా ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. అంతకుముందు ములుగు పల్లె ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరిక సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ మహాముత్తారం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సురేందర్, పిఆర్టియు సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి రాజేంద్రప్రసాద్, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, ఎస్ చంద్రకళ, హనుమంతు. మంజుల, జయమధుకర్. ప్రకాష్. పాపయ్య. సంపత్. రాజశేఖర్. మల్లారెడ్డి.రామకృష్ణ. చైతన్య. షరీఫ్. రాజబాపు. రమేష్. వెన్నెల. కవిత రజిత.రోజా. కవిత. బాపు. శ్రీనివాస్. బాలాజీ. వెంకటనారాయణ నెహ్రూ నాయక్.తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల లో బిజెపి జెండా ఎగురుతుంది

## జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి జనవరి 7 (నినాదం):** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణు లు సర్వం సిద్ధంగా ఉండాలని నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి దిశానిర్దేశం చేశా రు. బుధవారం నల్లగొండ కార్పొరే షన్ సన్నాహక సమావేశం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ నల్గొండ పట్టణం చాలా సంవత్సరాల తర్వాత కార్పొ రేషన్ గా మారడంతో కేంద్రం నుండి నిధులు నేరుగా వస్తానని తెలిపారు. ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరటం ఖాయమని ఆయన తెలిపారు. నల్లగొండ పట్టణానికి వచ్చిన నిధు లు గతంలో కేంద్రం నుండి రావడం జరిగిందని అమృత్ స్కీం నిధులు నల్గొండ పట్టణానికి అందడం వల్ల అండర్ గ్రౌండ్ వ్యవస్థ మెరుగుపడిం దని, కేంద్రం నుంచి వచ్చే నిధులతో నే వీధిలైట్లు తదితర అభివృద్ధి కా ర్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. గతంలో మున్సిపాలిటీ పాలక పక్షాలు నల్లగొండ పట్టణ అభివృద్ధిని విస్మరించి కమీషన్ ల కోసం పాకులాడుతూ పట్టణ అభివృద్ధిని అదమర్చిపో యారని ఆరోపించారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇప్పటికీ సరైన స్మశాన వాటికలు లేక కేంద్రం ఇచ్చే నిధులను దుర్వినియోగం చే సి నల్గొండ పట్టణ ప్రజల ఇబ్బందు లకు గురిచేసిన ఈ పాలక పక్షాలకు రాబోయే ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు ప్రసాద్, మాధగోని శ్రీనివాస్ గౌడ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖ ర్, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, పల్లె బో యిన శ్యాంసుందర్, నూకల వెంక రెడ్డి, పోతెపాక లింగ స్వామి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, లోకన బోయిన రమణ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు, కంకణా ల నాగిరెడ్డి, రావిరాల వెంకన్న, గు ర్రం వెంకన్న, దాసరి సాయి, పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకన్న, చింత ముత్యాలరావు, నీరజ, ఒంగోలు రాఖీ, మంగళపల్లి కిషన్, బిపంగి జగ్జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మండల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

## తహసీల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**కోదాడ ,నినాదం:** కోదాడ మండల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహసీల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ గురువారం పిలుపునిచ్చారు. కోదాడలో నిర్వహించిన మండల సర్పంచుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచుల సేవలను గుర్తించి అధికారులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కోదాడ ప్రజాప్రతినిధులు, ఏఈ రాము, ఎంపీఓ రాంబాబు, ఏవో రజనీ,రవి,రమణ, టానియ,గోపి,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొత్త గురవయ్య



**కోదాడ,నినాదం:** మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో 15 గ్రామాల సర్పంచులు పాల్గొని ఏకగ్రీవం తెలిపారు. తహసీల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ ఆధ్వర్యంలో నూతన సర్పంచులను సన్మానించారు. సర్పంచ్ ల సమస్యలపై పోరాడుతానని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గురవయ్య తెలిపారు. ఉపాధ్యక్షురాలిగా లిక్కి గురవమ్మ, కోశాధికారి మందుల నాగయ్య, జనరల్ సెక్రటరీగా పాలకి సురేశ్, సలహాదారుగా పోతురాజు సత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, సర్పంచ్ లు అల్సకాని భవాని శరబయ్య, డి బాబ్జీ నాయక్, కుటుంబరావు, కాసాని సంధ్య, హాజీ నాయక్, జి తులిశమ్మ, భవాని వెంకటేశ్వర్లు, ఝాన్సీ, జి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ఐక్యత తక్షణ కర్తవ్యం

## రాజ్యాంగ హక్కుల్ని అపహాస్యం చేస్తున్న బిజెపి- సిపిఐ సెమినార్ లో మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి






**మహబూబాబాద్ జనవరి 7(నినాదం):** దేశంలో నిరంతరం పేదల పక్షాన నిలబడి పోరాడి కమ్యూనిస్టుల ఐక్యత తక్షణ కర్తవ్యం అని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి అన్నారు బుధవారం మహబూబాబాద్ లోని లయన్స్ భవనంలో భారత దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత నేటి ఆవశ్యకత అనే అంశంపై బి విజయ సారథి అధ్యక్షతన జరిగిన సెమినార్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కమ్యూనిస్టు పార్టీలు చీలిపోయి బలహీన పడడం వల్లనే దేశంలో మతోన్మాదులు పెరిగిపోయారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని మోడీ ప్రభుత్వం నియంతృత్వ, ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నించిన విపక్షాలు, మేధావులు, కవులు, కళాకారులపై కక్ష గట్టి అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని కమ్యూనిస్టులు విడిపోవడం విచిన్నంతో దేశంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రజల పక్షాన నిలబడి పోరాడా కమ్యూనిస్టులు ఐక్యం కావాలని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈనెల 18న ఖమ్మంలో జరుగు సిపిఐ జాతీయ శతవార్షికోత్సవాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కోరారు.చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. వందేళ్ల సిపిఐ సమర చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలిన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు.ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని, వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిధ్యంవహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని తెలిపారు.శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారంనిర్వహించినట్లు ఆయన తెలిపారు.కరపత్రాలు, పోస్టర్లు, జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. ఖమ్మంలో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్ కు అన్ని వామపక్షాల జాతీయ నాయకులు హాజరు కానున్నారని తెలిపారు.సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబి, వామపక్షాల నేతలు దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొనునున్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బి అజయ్ సారధి రెడ్డి,నల్లు సుధాకర్ రెడ్డి రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్,చింతకుంట్ల వెంకన్న టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, ప్రజాపక్షం జిల్లా స్టాపర్ కల్లూరి ప్రభాకర్, టీఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఉదయధీర్ 143 జిల్లా కన్వీనర్ గట్టయ్య పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారణకు గ్రామ సర్పంచ్ చర్యలు

## నినాదం కథనానికి స్పందన...




నినాదం
గ్రామాల్లో అధికమైన కోతులు, కుక్కల బెడద
జంకుతున్న జనాలు...ఆగమవుతున్న పంటలు

**కోదాడ,జనవరి 7(నినాదం):** కుక్కలను చంపకుండా వాటిని నివారించేందుకు అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ సర్పంచ్ కంటూ లాజర్, ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్ నియంత్రణ చర్యలు చేపట్టారు.. కుక్కలను పట్టేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న వారిని పిలిపించి గ్రామంలోని కుక్కలను పట్టించి జనసంచారం లేని సురక్షిత ప్రాంతంలో విడిచి పెడుతున్నారు. ఖర్చు ఎక్కువైనా కుక్కల నివారణకు చర్యలు చేపడుతున్న సర్పంచ్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. నినాదం పత్రికలో వచ్చిన డిసెంబర్ 27వ తారీఖున వచ్చిన గ్రామాలలో కుక్కల బెడద తీవ్రం అనే వార్త కథనం తమ దృష్టికి వచ్చిందని, గ్రామంలో కూడా ప్రజల నుండి ఫిర్యాదులు అందాయని, అందుకే నియంత్రణ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ లాజరు తెలిపారు. మిగతా గ్రామాలలో కూడా నూతనంగా ఏర్పడ్డ సర్పంచులు ఇదే తరహాలో ఆలోచన చేసి కుక్కల బెడదను నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రెవెన్యూ అధికారులు అంకితభావంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి జనవరి 7 (నినాదం ):** రెవెన్యూ అధికారులు అంకితభావంతో, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. పెండింగ్ లో ఉన్న వివిధ రకాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న భూ భారతి, భూ రికార్డులు, భూమి వివాదలు, రెవెన్యూ సదస్సులలో సాదా బైనామా లపై వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. ప్రతిమండలంలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను సమీక్షించాలని ,భూ సంబంధ వ్యవహారాలలో పారదర్శకతకు ప్రాధ్యనత ఇవ్వాలని తెలిపారు. అసైన్డ్ భూముల విషయంలో పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని చెప్పారు. విద్యార్థుల ఉపకార వేతనాలకు సంబంధించి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా కుల, ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే ఇవ్వాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక పెట్రోల్ బంకు ఏర్పాటు చేసేందుకు స్థలాలకై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ లో భాగంగా ఇప్పటివరకు 61 శాతం పూర్తి చేయడం జరిగిందని, దీనిని 75 శాతానికి తీసుకు వెళ్లేందుకు ప్రతిరోజు బిఎల్ఓ లతో సమీక్షించాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, తహసిల్దార్లు హాజరయ్యారు.

# భూములు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం

- కొత్తకోటలోని 4వ వార్డులో 4 ఎకరాల భూమి పేరు మార్పిడి ఎలా జరిగింది?
- అవినీతి అధికారులను కబ్జాకోరులను భరతం పట్టే వరకు వదలం
- హక్కుదారులకు బీసీ పొలిటికల్ జెఏసి అండగా ఉంటుంది

నిజాలు నిగ్గు తేల్చేందుకు లోకాయుక్తను ఆశ్రయిస్తాం
బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 7 (నినాదం) :** రాజకీయాలను, ఆర్థిక పలుకుబడిని ఉపయోగించుకుని ఇతరుల భూములు, ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా కబ్జా చేస్తుంటే బీసీ పొలిటికల్ జెఏసి చూస్తూ ఊరుకోదని స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లును కలిసి కబ్జాలకు గురైన భూములపై విచారణ జరపాలని ఫిర్యాదు చేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కొత్తకోట మున్సిపల్ పరిధిలోని కుమ్మరికుంటను పరిశీలించడానికి వెళుతుండగా కొన్ని ఆసక్తికరమైన నిజాలు వెలుగు చూశామన్నారు.సర్వేనెంబర్ 295, 296, 297, 302 లోని నాలుగు ఎకరాల భూమి 2009-10 వరకు హాజీ భద్రుద్దీన్ అనే వ్యక్తి పేరుపై ఉందన్నారు. కానీ 2010-11 లో ఇట్టి భూమి ఇతరుల పేరుపై మార్పిడి జరిగిందన్నారు. ఈ వివరాలు కూడా రెవెన్యూ అధికారులు రాతపూర్వకంగా ఇచ్చారని తెలిపారు. కానీ ఫైల్ నెంబర్ లేకుండా, ఎలాంటి ఆధారం లేకుండా ఎలా పేరు మార్పిడి జరిగిందని ఆయన ప్రశ్నించారు. ఇట్టి భూమి హాజీ భద్రుద్దీన్ అనే వ్యక్తికి చెందిన భూమిగా అందరికీ తెలిసిన బహిరంగ నిజమే అని గుర్తు చేశారు.అంతేకాకుండా ఈ భూమి పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూములు ఇతర పట్టా భూములు కూడా కబ్జాకు గురైనట్లు తెలుస్తుందని, ఎలాంటి సరైన ఆధారం లేకుండా ఇతరులపై ఏ విధంగా మార్పిడి జరిగిందో నిగ్గు తేలుస్తామన్నారు. అక్రమాలకు రాజకీయ పలుకుబడి ఉపయోగించారా? లేక అధికారులకు లంచాలు ఎరవేసి మార్పిడి చేసుకున్నారా? అనే వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే విచారణ జరిపించి కబ్జా చేసిన అక్రమార్కులు, అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ, లోకాయుక్తను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జెఏసి కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, నాయకులు సయ్యద్ గూడూషా, వివి గౌడ్, మహేందర్ నాయుడు, బత్తుల జితేందర్, దేవర శివ, ధర్మేంద్ర సాగర్, రాఘవేందర్ గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

# శాశ్వతంగా దేవాదుల నీటి విడుదల కొనసాగించాలి

## బీఆర్ఎస్ యువజన విభాగం సభ్యుడు కొర్ర ఆనంద్ నాయక్



**మహాముత్తారం, జనవరి 07(నినాదం):** ప్రస్తుతం దేవాదుల అవుట్ లెట్ నుంచి తాత్కాలికంగా విడుదల చేస్తున్న ఈ నీటి ప్రవాహాన్ని శాశ్వతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యువజన విభాగం సభ్యుడు కొర్ర ఆనంద్ నాయక్ కోరారు. బుధవారం మండలంలోని బోర్లగూడెం, పెగడపల్లి గ్రామ పంచాయతీలకు రబీ పంటల సాగు కోసం ఏర్పాటు చేసిన దేవదుల తాత్కాలిక అవుట్‌లెట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి విడుదలకు సంబంధించిన ఖర్చును ప్రభుత్వం భరించాలే గానీ, సామాన్య రైతులపై మోపకూడదని స్పష్టం చేశారు. రైతులకు స్థిరమైన నీటి సౌకర్యం అందేలా శాశ్వత నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోదావరి నీరు కేవలం 4 కిలోమీటర్ల దూరంలోనే ప్రవహిస్తున్నప్పటికీ, ఈ గ్రామ పంచాయతీల రైతులు సాగునీటి కోసం తమ సొంత డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి దురదృష్టకరమని అన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ బాధ్యత అని, రైతులు ఈ ప్రాజెక్టు పేరుతో ఖర్చులు భరించాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులకు సాగు నీరు అందించడం ప్రభుత్వ హక్కు అని, ఈ అంశాన్ని రాజకీయ రంగు అద్దకుండా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కారం సాధించాలన్నారు.


# సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

## ఎంఈఓ రవీందర్ రెడ్డి



**మహాముత్తారం, జనవరి 07(నినాదం):** ఈ నెల 17 నుంచి ప్రారంభమయ్యే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి రవీందర్‌రెడ్డి కోరారు. మహాముత్తారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీడీవో నిశాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్వో శ్రీనివాస్, మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని , సీఎం క్రీడా పోటీలు గ్రామస్థాయిలో ఈనెల 17 నుండి 22 వరకు. మండల స్థాయిలో ఈనెల 28 నుండి 31 వరకు. నియోజవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు. జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుండి 14వ వరకు. రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.. మండలంలో జరిగే ఈ సీఎం క్రీడా పోటీలకు సబ్ జూనియర్ , జూనియర్, సీనియర్ విభాగాలలో బాలబాలికలు, పురుషులకు. స్త్రీలకు ఖోఖో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్ విభాగంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, క్రీడాభిరుచి కలిగిన యువతి యువకులకు, క్రీడాభిమానులకు గ్రామస్థాయి అధికారులు అవగాహన కల్పించి ఆన్లైన్లో అధిక సంఖ్యలో నమోదు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, సురేందర్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ చైతన్య, ఆశ్రమ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఎంపీ ఈవో తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ జనవరి 7 (నినాదం ) :** మిర్యాలగూడ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇండ్ల గణేష్ ఆధ్వర్యంలో బుధవారంస్థానిక అమరవీరుల స్థూపం నందు 2026 నూతన సవంత్సర ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఫ్యాన్స్ అందరూ కలిసి చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ముందు ముందు కూడా ఏ కార్యక్రమం ఉన్న ఫ్యాన్స్ అందరూ ముందుండాలని అన్నారు.మాకు ఎల్లవేళలా తోడు ఉంటున్న ఎన్టీఆర్ కి ధన్యవాదాలు తెలియజేస్తునని అన్నారు.ఫ్యాన్స్ అందరికీ నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు లాకా రాజశేఖర్,బంటు రాజు,నగేష్, శివశంకర్, మహేందర్,రాము,సాయి,సైదులు,ధర్మతేజ,సోమయ్య,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం : సర్పంచ్ శేఖర్ రావు



**మిర్యాలగూడ జనవరి 7 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేద్దామని ఉట్లపల్లి సర్పంచ్ కొనకంచి చంద్ర శేఖర్ అన్నారు బుధవారం ఉట్లపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తిథి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ చంద్ర శేఖర్ రావు యొక్క తండ్రి కీ.శే. అంతయ్య జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులు భోజనం అందించారు. మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సలీమాతో పాటుగా ఉపాధ్యాయ బృందం, ఉప సర్పంచ్ మాతంగి రవి, మరియు 1992-93 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు నిరంజన్, కృష్ణమూర్తి, పిన్నం యాదగిరి, రమణ, మరియు గ్రామ పెద్దలు, వివిధ రంగాల్లోని ప్రముకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు మరింత వేగంగా 'సీఎంపీఎఫ్' సేవలు
### రీజినల్ కమీషనర్ గోవర్ధన్



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 06(నినాదం):** సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులకు, కాంట్రాక్టు వర్కర్స్ కి సీఎంపీఎఫ్ సేవలు మరింత వేగవంతంగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు రీజినల్ కమీషనర్ గోవర్ధన్ అన్నారు. మంగళవారం సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-2 డివిజన్ పరిధిలోని జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ లో వెల్ఫేర్ ఆఫీసర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్(సీఎంపీఎఫ్) క్లైమ్ ల పరిష్కారం, సవరించిన పెన్షన్ వివరాలు, కొత్త సి యం పి ఎఫ్ నెంబర్ల కేటాయింపు, కాంట్రాక్టు ఉద్యోగుల యొక్క సి - కేర్స్ పోర్టల్ లో డేటా ఎంట్రీ గురించిన వివరాలు క్షుణంగా తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సీఎంపీఎఫ్ కార్యాలయ అధికార సిబ్బంది రాఘవేంద్ర రెడ్డి, వరప్రసాద్, అనిత, భారతి, అర్జీ-2 డివైపియం వంశీధర్ (పర్సనల్), సంక్షేమ అధికారులు సాయి కృష్ణ, అజీజ్, నరేష్, సివిల్ ఎస్ఈ ప్రతాపగిరి రాజు, వకీల్ పల్లి మైన్ వెల్ఫేర్ స్టాఫ్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో మూడో రోజు కంటి పరీక్షలు



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 07 (నినాదం):** పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ శీతాకాల శిబిరం మూడో రోజులో భాగంగా ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు.నేత్ర వైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామస్థులను శిబిరానికి తీసుకువచ్చారు.ఈ శిబిరంలో వందమందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా,వారిలో 37 మందికి కంటి పొరలు ఉన్నట్లు గుర్తించారు.వారికి సంక్రాంతి పండుగ అనంతరం ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్,గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.ఇందుకు అవసరమైన ఉచిత రవాణా,భోజన వసతులు కూడా కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.శిబిరం అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్,ఉపసర్పంచ్ కొండ శ్రావణ్,పంచాయతీ సెక్రెటరీ గుమ్మడి సదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ. సమద్,అధ్యపకురాలు ఆమని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి
### కౌటాల సీఐ సంతోష్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం) :** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కాగజ్‌నగర్ డీఎస్పీ ఎం.డి. వాహిదుద్దీన్ మార్గదర్శకత్వంలో, కౌటాల సీఐ బి. సంతోష్ నాయకత్వంలో మంగళవారం కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కౌటాల ఎస్సై చంద్రశేఖర్ స్థానిక ప్రజల సహకారంతో కౌటాల స్టేడియం నుండి తలోడి చౌరస్తా వరకు హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ద్విచక్ర వాహనదారులకు కౌటాల సిఐ సంతోష్ రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల సంభవించే ప్రాణాంతక ప్రమాదాలు, తలకు గాయాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. హెల్మెట్ వాడకం వలన ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు తన ప్రాణ భద్రతను స్వయంగా కాపాడుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. అలాగే అధిక వేగంతో వాహనం నడపరాదని, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు లైన్ డిసిప్లిన్‌ను తప్పనిసరిగా పాటించాలని ద్విచక్ర వాహనదారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. రోడ్డు భద్రత అనేది ఒక్క పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతన్నారు. భవిష్యత్తులో కూడా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మరియు ప్రజల్లో ట్రాఫిక్ అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పలువురు పోలీసులు పేర్కొన్నారు.

## మున్సిపాలిటీ ఓటర్ జాబితాపై అభ్యంతరాల ఫిర్యాదులను పరిష్కరించాలి
### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 07.(నినాదం):** మున్సిపాలిటీ ఓటర్ జాబితాల పై వచ్చిన అభ్యంతరాలను ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతోపాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని వివరించారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని అన్నారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాల పై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించారు. అభ్యంతరాల ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15 న విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1న విడుదల చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాల ఫిర్యాదులను చర్చించారు. ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలలో విద్యార్థినులు
# మంచి ఫలితాలు సాధించాలి
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 07 (నినాదం)** రానున్న 10వ తరగతి,ఇంటర్ పరీక్షలలో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెరుగుతున్న చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా అందించిన 5 వేల లీటర్ల సామర్థ్యం గల హీట్ పంప్ సరిగ్గా పని చేస్తుందా,పిల్లలకు ఉపయోగపడుతుందా అనే వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లా చదువుతున్నారు,పిల్లలకు స్టడీ అవర్స్ సరిగా జరుగుతున్నాయా వంటి వివరాలను ఆరా తీశారు.10 వ తరగతి,ఇంటర్ విద్యార్థినులు బాగా చదువుకోవాలని,ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం అందించాలని,గురుకులం లోని వంటశాలను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలు పండ్లు,పాలు,సన్న బియ్యం ఇతర పదార్థాలు సరిగ్గా సరఫరా అవుతున్నాయా వివరాలు తెలుసుకున్నారు.పిల్లలకు తాజా కూరగాయలు మాత్రమే ఆహారంలో వినియోగించాలని, స్టోర్ చేసిన ఆహారం పిల్లలకు అందించ వద్దని ఎప్పటికప్పుడు వేడివేడిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలకు 5000 లీటర్ల హీటర్ అందించినందుకు విద్యార్థులు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చూపు...
# మున్సిపల్ వైపు...
### పుర పోరుకు పోటీకి సై అంటున్న యువత - స్థానిక సమస్యలేఎజెండా

**సుల్తానాబాద్, జనవరి 07 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో యూత్ పవర్ ఏంటో చూ పిద్దాం...మున్సిపల్ ఎన్నికల్లో బరిలో నిలిచి తమ సత్తా ఏమిటోచూపిస్తామంటూ యువత ముం దుకొస్తున్నారు. వారితో రాజకీయం ఏమవుతుందని లైట్ గా తీసుకునే రాజకీయ నేతలకుజరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల న్న పట్టుదలతో చాలామంది యూత్ కౌన్సిలర్ గా పోటీ చేసేందుకుముందుకొస్తున్నారు. మునుపెన్న డూ లేని విధంగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చే యాలని పట్టుదలతో ఉన్నారు. ఆశావాహుల పే ర్లు రోజు రోజుకి పెరిగిపోతుండటం హాట్ టాపిక్ మారింది. మున్సిపల్ ఎన్నికలు అంటే ఆషామాషీ కాదని, జేబు బరువు చూసుకోవాలని, లక్షలు ఖర్చు చేస్తే తప్ప ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల్లో గెల వలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు వంటి పరిస్థితు ల్లో రాజకీయంగా తలపండిన వారు, మేధావుల సలహాలు సూచనలు తీసుకుంటూ, రాజకీయ అ రంగేట్రం చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్ర స్తుత పరిస్థితు ల్లో డబ్బులు ఒక్కటే ఉంటే సరిపో దని, ప్రజల్లో మంచితనం, పలుకు బడి కూడా అ వసరమని, అన్నింటి కంటే ముఖ్యంగా ప్రజా సేవ చే యగలుగు తారన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగిం చిన వారికి ఖచ్చితం గా ప్రజలు వారికే పట్టంకడ తారనే అభిప్రాయాన్నిమరికొంద రుయూత్ వ్యక్తం చేస్తున్నారు.

**పదవిపై యువత ఉత్సాహం...**

మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేయాల ని యువత ఇప్పటి నుంచి ప్రయత్నాలు మొదలు పెట్టారు. గతంలో లేని విధంగా ఈసారి యువత రాజకీయా ల్లోకి రావడానికి మక్కువ చూపుతు న్నారు. యువత ఇప్పటి



నుండే ఇంటింటా తిరుగు తూ ఎం పెద్దయ్య, ఏంపెద్దమ్మ బాగున్నావా, అంటూ పలకరిస్తూ ఈసారి కౌన్సిలర్ నిలబడుతున్నా ను,ఒకసారి కలిసి వెళ్లిపోదామని వచ్చాను, అని మాట ముచ్చట కలుపు తున్నారు. అటు కాంగ్రెస్ రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నాం అభి వృద్ధి చేస్తున్నాం కాబట్టి ఎన్నికల్లో మేమే గెలుస్తాం అనే ధీమాతో ఉన్నారు.ఏది ఏమైనా యువత రాజకీయాలకురావడం అవసరం ఉందని యువత తోటే మార్పు మొదలవుతుందని ప్రజలు అంటు న్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో 2కోట్ల 30 లక్షల చరవాణులు అందజేత

- చోరికి గురైన 83 సెల్ ఫోన్ల రికవరీ
- తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల విలువ గల ఫోన్లను బాధితులకు అందజేత
- ఇప్పటి వరకు రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల, ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను బాధితులకు అప్పగించిన నిర్మల్ పోలీసులు
- మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా www.ceir.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలి
- సెకండ్ హ్యాండ్ మొబైల్స్ లో చోరీ ముఠాలను గుర్తించాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశం



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 06.(నినాదం) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి CEIR పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి 83 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని CEIR ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 83 మొబైల్ ఫోన్లు (తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.CEIR వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1910 ఫోన్లు (సుమారుగా రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల,ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.వినియోగ దారులు,సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చినవి, చోరీకి గురైనవో కాదో సరిచూసుకోవాలని, అనుమానం ఉన్న ఫోన్లను కొనరాదని తెలిపారు. అంతేకాకుండా ఒకే వ్యక్తి వద్ద లేదా కొద్ది మంది వద్ద పెద్ద సంఖ్యలో మొబైల్స్ దొరికితే, వారు ఏదైనా చోరీ ముఠా లేదా అనుమానాస్పద కార్యకలాపాలలో భాగమా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలని అడిషనల్ ఎస్పీకి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. CEIR ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## పుట్టెడు దుఃఖంలోనూ పుణ్యకార్యం

- బ్రెయిన్ స్ట్రోక్ తో సింగరేణి ఉద్యోగి మృతి
- నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు
- అభినంధించిన సదాశయ ఫౌండేషన్



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 07(నినాదం):** కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులు సమాజహితన్ని కాంక్షించి పుణ్య కార్యానికి పునుకున్నారు. వివరాలు.. సింగరేణి అర్జీ-2 డివిజన్ పరిధిలోని ఓసీపీ-3 బేస్ వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తూ పోతన కాలనీ 72వ బ్లాక్ 696 క్వార్టర్ లో నివాసముంటున్న వంగ భద్రయ్య(45) బుధవారం తెల్లవారుజామున డ్యూటీలో సడన్ గా బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు. మరణాంతరం మట్టిలో వృధాగా కలిసిపోయే నేత్రాలను దానం చేయడం వల్ల ఇద్దరు అందులకు చూపు ప్రసాధించినట్లవుతుందని సదాశయ ఫౌండేషన్ యైటింక్లయిన్ కాలనీ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు కీర్తిశేషులు భద్రయ్య తల్లిదండ్రులు రాజమౌళి, వెంకటలక్ష్మి , భార్య శ్రీదేవి, కుమార్తెలు కావ్యశ్రీ రమ్యశ్రీలకు అవగాహన కల్పించగా సమ్మతించిన ఫ్యామిలీ మెంబర్స్ నేత్రదానానికి అంగీకరించారు. ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియాన్ ప్రదీప్ నాయక్ సహకారంతో నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. సమాజహితన్ని కాంక్షించి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను తోటి ఉద్యోగులు బుకిని నారాయణ, కుంట తిరుపతి, అనిల్ రెడ్డి, పొన్నం కుమారస్వామి, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ సలహాదారు నూక రమేష్, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవితలు అభినందించి భద్రయ్య పార్థివ దేహానికి నివాళులార్పించారు. గౌరవ సలహా వాధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, ప్రచార కార్యదర్శి కె.వాసు,



## ఉచిత వైద్య శిబిరం...


**పెద్దపల్లి రూరల్,డిసెంబర్ 07 (నినాదం):** మండలంలోని హనుమంతుని పేట గ్రామంలో మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజిషియన్ డా.నాగరాజు,ఆర్థోపెడిక్ సర్జన్ డా. వేణుగోపాల్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్,బీపీ, ఈసీజీ,కీళ్ల నొప్పులకు సంబంధించిన పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ హనుమంతుని పేట గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు,సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ మేకల కుమార్,కార్యదర్శి అశోక్, వార్డు మెంబర్లు మరియు మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,బొంగోని హరీష్,రమేష్ తదితులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం
### అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని, జనవరి 07, (నినాదం):** రామగుండం 31వ డివిజన్ క్రెషర్‌నగర్‌కు చెందిన మెదరి గణేష్, మెదరి శివ, మెదరి నరేష్‌లు హైటెన్షన్ విద్యుత్ తీగలకు తగిలి అనారోగ్యానికి గురైన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితులకు ఆర్థిక సహాయం అందించారు. హరీష్ రెడ్డి మాట్లాడుతూ..దురదృష్టవశాత్తు కరెంట్ షాక్ కారణంగా ఈ కుటుంబాలు కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నారని, బాధితులకు నైతికంగా అండగా ఉండేందుకు ముందుండి సహకరిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున, అలాగే హరీష్ రెడ్డి ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.రామగుండం నియోజకవర్గ ప్రజలకు కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తమ అండదండగా నిలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా,బూరుగు వంశీకృష్ణ, తన్నీరు రాకేష్, ఈదునూరి శంకర్,మడిశెట్టి రవి, అల్లి గణేష్, కొండా సురేష్, అనిత, మంగ, దిలకళ రూత,రామగిరి రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

### ఉపసర్పంచ్ నీ సన్మానించిన మాజీ జెడ్పి చైర్పర్సన్ దంపతులు




**నిర్మల్ ప్రతినిధి, (సోన్) జనవరి 06.(నినాదం):** సోన్ మండలం కడ్తాల్ గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన పుట్టి అక్షయ సాయిరాం దంపతులను మంగళవారం ఇందిరానగర్ లో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వి. శోభారాణి, నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శోభారాణి సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ గ్రామ ఉపసర్పంచిగా ప్రజలతో ,పాలకవర్గంతో మమేకమై గ్రామ అభివృద్ధిలో నిస్వార్థంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో సమర్థవంతంగా మీ పాత్ర ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు బర్మ రాజ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ రూల్స్ పై స్కూల్ స్టూడెంట్స్ కి అవేర్నెస్ ప్రోగ్రాం



**గోదావరిఖని, జనవరి 07(నినాదం):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం స్టూడెంట్స్ కి "అరైవ్ అలైవ్" నినాదంతో ట్రాఫిక్ నిబంధనల పై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సి.ఐ. రాజేశ్వరరావు, మరియు ఎస్ఐ. హరి శేఖర్ హాజరై స్టూడెంట్స్ కి అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీసుల సూచనలు, భద్రత నియమనిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. రహదారి భద్రతా నియమాలను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### జీఎంగా పదోన్నతి పొందిన అధికారికి ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 07(నినాదం):** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ జీఎం సేఫ్టీగా విధులు నిర్వహిస్తూ రామగుండం రీజియన్-3 ఏరియా జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన ఎస్.మధుసూదన్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. అర్జీ-2 ఏరియా లోని జీఎం ఆఫీసులో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఏరియా అఫీషియేటింగ్ జనరల్ మేనేజర్ మాలోత్ రాముడు తోటి అధికారులతో కలిసి పూలమాలలతో సత్కారించి శాలువాతో సన్మానించిన జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యాక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి, ఏజీఎం(పర్సనల) అరవింద్ రావు,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డీజీఎం (పర్చేస్) వెంకట రాంచంద్ర , డీజీఎం(సర్వే) ఉజ్వల్ బంధోపాధ్యాయ, సివిల్ (ఈఈ) ప్రతాపగిరి రాజు, ఎస్టేట్స్ ఆఫీసర్ సునీత, ఐటి మేనేజర్ అశ్విని, పిఏ టు జీఎం కృష్ణమూర్తిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### అటవీ ప్రాంత ప్రజలకు సౌకర్యవంత జీవనానికి

# సత్వరమే చొరవ చూపాలి

## అటవీశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 7 (నినాదం):**



బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. అభివృద్ధి పనులకు సంబంధించి తమ పరిధిలో ఉన్న అటవీ అధికారులు శాఖాపరమైన అనుమతులు వీలైనంత త్వరగా ఇవ్వాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ, పివిటిజి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అడ్డంకులను తొలగించాలని అన్నారు. అవసరమైతే రెవెన్యూ, అటవీ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే చేపట్టాలని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఆర్వోఎఫ్ఆర్ సమస్యలు ఉంటే వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఎడి సర్వే & ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, రెవెన్యూ, ఇంజనీరింగ్,విద్యుత్ శాఖల అధికారులు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలే నవ సమాజ ప్రతీకలు



## ఎస్సై ఉదయ్ కుమార్

**వెల్గటూర్,జనవరి07(నినాదం న్యూస్):**

సమాజాన్ని ప్రభావితం చేయడంలో పత్రికలు చాలా కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై ఉదయ్ కుమార్ అన్నారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో 'నినాదం దినపత్రిక' 2026 క్యాలెండర్ ను తన సిబ్బంది,ఉమ్మడి వెల్గటూర్ మండల రిపోర్టర్ గాలిపెల్లి నరేష్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నెలకొన్న సమస్యలను అధికారులకు,ప్రజాప్రతినిధులకు తెలియజేయడంలో పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు.ప్రజలను చైతన్యం చేస్తూ,సమాజంలో సమస్యలను వెలికి తీయడంలో 'నినాదం దినపత్రిక' ప్రత్యేకతను చాటుకుందని,ఇందుకు కృషి చేస్తున్న యాజమాన్యాన్ని,స్థానిక రిపోర్టర్ గాలిపెల్లి నరేష్ ను ఆయన అభినందించారు.కార్యక్రమంలో ఏ ఎస్సై శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ అశోక్,మల్లేష్,రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లగొండలో నేడు మంత్రి

# కోమటిరెడ్డి పర్యటన



**నల్లగొండ ప్రతినిధి, జనవరి 7 (నినాదం)**

నేడు రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు పాల్గొన్నట్లు బడుగు చంద్రశేఖర్ ప్రకటనలోతెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### చెన్నూర్ ఉర్స్ ఉత్సవాలకు

# మంత్రి వివేక్‌కు ఆహ్వానం

**చెన్నూర్, జనవరి 7(నినాదం)**



చెన్నూర్ పట్టణంలో హజ్రత్ సయ్యద్ షా రహమతుల్లా అలై ఉర్సు ఉత్సవాలు జరగనున్న 14 మరియు 15 వా తేదీన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఆహ్వానించిన సందల్ మరియు ఉర్స్ కమిటీ సభ్యులు ఉత్సవాలలో కుల మతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో అందరూ పాల్గొనాలని ఉర్స్ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## నిబంధనల ప్రకారం ఇసుక కేటాయించాలి

## కొత్తపల్లి ఇసుక క్వారీ తనిఖీ: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, జనవరి 7(నినాదం)**



ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇసుక క్వారీ నిర్వహించాలని, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి పరిధిలోని ఎల్ఎండి రిజర్వాయర్ జలాల నుండి పూడికతీత, పూడిక నుండి ఇసుక వేరు చేసే విధానాన్ని, ఇసుక క్వారీ నిర్వహణను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దిష్ట పరిమితికి మించి ఇసుక తరలించినా, కేటాయించిన వాహనాలు కాకుండా ఇతర వాహనాలు క్వారీలోకి వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనం వివరాలు, లోడింగ్ పరిమితి, వేబిల్లులు వంటివి రికార్డు చేయాలని తెలిపారు. నిర్దిష్ట వేళల తర్వాత ఇసుక లోడింగ్ చేయరాదని అన్నారు. దిగువ మానేరు జలాశయంలో 0.3 టీఎంసీల సామర్థ్యంలో పేరుకుపోయిన పూడికను తొలగించే కార్యక్రమంలో భాగంగా ఈమోట్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ పూడకతీత పనులను చేపట్టింది. పూడిక నుండి వచ్చిన ఇసుకను వేరు చేస్తూ టీజీఎండిసి పర్యవేక్షణలో వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్న విధానాన్ని కలెక్టర్, సిపి పరిశీలించారు. క్వారీ నుండి ఇసుక లోడింగ్, వేయింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. రికార్డులు, వేబిల్లులు తనిఖీ చేశారు. సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ లోడింగ్ వేయింగ్ సమయంలో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలని అన్నారు. సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఇసుక కేటాయింపు ఉండాలని, తనిఖీల్లో అక్రమాలు బయటపడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిఈఈ శ్రీనివాస్, ఏఈఈ సంజన, ఏఈ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ ఆటకు ఎంపికైన బాసర విద్యార్థిని

## అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి (బాసర) జనవరి 7 (నినాదం):**

బాసర మండలం కిర్గుల్ (బి), గ్రామానికి చెందిన, దిలావర్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముత్యాల మనో రంజని అండర్–17 కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్పే ర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవగా, ఎస్పీ విద్యార్థిని అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కష్టపడి సాధన చేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమవుతుందని విద్యార్థినికి ప్రోత్సాహం అందించారు.విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం ద్వారా సమాజానికి మంచి ఆదర్శంగా నిలవాలని సూచించారు.





# మా ఇంటి బంగారంతో సమంత పలకరింపు

సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడిరచారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు. 'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

# ఆ రెండు చిత్రాలకు హైకోర్టులో ఊరట

## టిక్కెట్లు పెంచుకునేలా ఉత్తర్వులు

'ది రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల విషయంలో గతంలో సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు 'పుష్ప2', 'ఓజీ', 'గేమ్ ఛేంజర్', 'అఖండ 2' చిత్రాలకే పరిమితం చేసింది. దీంతో తాజా చిత్రాల నిర్మాతలకు ఊరట లభించినట్లయ్యింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరుతూ వేర్వేరుగా పిటిషన్లు వేశారు. టికెట్ ధరల



పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన తీర్పును ఆ చిత్రాల వరకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ రెండు చిత్రాలకు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం లభించింది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'ది రాజాసాబ్' జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానుంది. హైకోర్టు ఉత్తర్వులతో 'ది రాజాసాబ్' బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి.

NINADAM CINEMA

# నేనిప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు

## రూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి

'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.



# ఏప్రిల్‌లో దృశ్యం-3 విడుదల



మలయాళం నుంచి క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చి దక్షిణాది భాషల్లో సూపర్ క్రేజ్ సంపాదించిన ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ దృశ్యం. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడీ ఫ్రాంచైజీలో అందరినీ మెస్మరైజ్ చేసేందుకు మరోసారి దృశ్యం 3 కూడా వస్తోంది. మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం3 గత సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయింది. తాజా అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. ఇక ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రకటన రానే వచ్చింది. దృశ్యం ఎంతో మందిని ప్రభావితం చేస్తూ ఇప్పటికీ క్యూరియాసిటీతో ఎదురుచూసేలా చేస్తున్న సినిమా అని అన్నాడు డైరెక్టర్ జీతూ జోసెఫ్. ఎలాంటి భారీ అంచనాలు పెట్టుకోకుండా చూసే ఫ్రాంచైజీ ఇదని.. దృశ్యం 3ఏప్రిల్ తొలివారంలో మీ ముందుకు వస్తోందని ప్రకటించాడు. మొత్తానికి మూవీ లవర్స్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దృశ్యం థర్డ్ పార్టు రిలీజ్‌కు సంబంధించి డైరెక్టర్ జీతూ జోసెఫ్ క్రేజీ వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌తోపాటు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. జార్జ్‌కుట్టీ ప్రపంచంలోకి మరోసారి తీసుకొస్తూ.. అంటూ మోహన్ లాల్ చాలా రోజుల క్రితం షేర్ చేసిన ఫొటో ఒకటి ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది. దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787